VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : మంగళవారం 16.06.2026

సంపుటి : 08 సంచిక : 07 , పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com



## జడ్జిల నియామకాల్లో తెలంగాణ అడ్వకేట్స్ కు ప్రాతినిధ్యం ఇవ్వాలి

8

# 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం
- ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ఫలితాలపై నివేదికల పరిశీలన
- అన్ని శాఖల పనితీరుపై సీఎం సమగ్ర ఆరా
- ప్రచారం, ఫీడ్‌బ్యాక్ నమోదు పై ప్రత్యేక ఆదేశాలు
- జిల్లా స్థాయిలో సమీక్షలు నిర్వహిం చాలన్న సూచన
- అధికారుల పనితీరుపై కఠిన హెచ్చరికలు



**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

మార్చి 16 నుంచి జూన్ 12 వరకు చేపట్టిన 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల ఫలితాలు, విభాగాల వారీగా అమలైన అభివృద్ధి పనులపై అధికారుల నుంచి సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో రాజ్యసభ ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ సీవీ ఆనంద్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 99 రోజుల పాటు జిల్లాల నుంచి గ్రామ స్థాయి వరకు చేపట్టిన కార్యక్రమాలపై అన్ని శాఖలు నివేదికలు సమర్పించాయి.సక్రమంగా అమలు చేసిన విభాగాలను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాన కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ల వరకు ప్రతి నెల క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరిగా ఉండాలని గత ఆదేశాలను గుర్తు చేశారు. పర్యటనలకు వెళ్లని అధికారులు, కలెక్టర్లపై నివేదిక ఇవ్వాలని చీఫ్ సెక్రటరీని ఆదేశిస్తూ, క్రమశిక్షణా చర్యలపై వివరణ కోరాలని సూచించారు.కొన్ని విభాగాలు తమ పనులను తగిన స్థాయిలో ప్రచారం చేయలేకపోయాయని సీఎం అభిప్రాయపడ్డారు. మీడియా, డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థంగా తెలియజేయాలని, దీనికి ఉన్నతాధికారులే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు.గ్రామ స్థాయిలో వచ్చిన సమస్యలు, ప్రజా ప్రతినిధులు ఇచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను తప్పని సరిగా నమోదు చేసి పరిష్కరించాలని ఆదేశించారు. మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, ఆస్తుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని సూచించారు.

▶ మిగతా 2లో



2

## అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందాన్ని స్వాగతించిన మోదీ

- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు పలకడంపై ప్రధాని హర్షం
- అమెరికా, ఇరాన్ అంగీకారాన్ని స్వాగతించిన భారత్
- శాంతి, స్థిరత్వాల పునరుద్ధరణకు ఇది కీలక పరిణామమన్న మోదీ
- స్వేచ్ఛా నౌకాయానం, వాణిజ్యానికి ఒప్పందం దోహదపడుతుందని ఆశాభావం
- మిగిలిన అంశాలపైనా సానుకూల చర్చలు కొనసాగాలని ఆకాంక్ష

## నావికుల మృతిపై కేంద్రం మౌనం దారుణం: రాహుల్, ఖర్గే



2

## మెట్రో విస్తరణను అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ



2

## ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అభాండాలు నిరాధారం ఆరోపణలు చేసోంది

- బీజేపీ స్టేట్ చీఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు
- ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహారంపై కాంగ్రెస్ విమర్శలను ఖండించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు
- గతంలో సీఈసీలకు పద్మ పురస్కారాలు, రాజ్యసభ పదవులు ఇచ్చింది కాంగ్రెస్ నని వ్యాఖ్య
- ఎస్ఐఆర్ ప్రక్రియ కొత్తది కాదని స్పష్టీకరణ
- గతంలోనే 12 సార్లు ఈ ప్రక్రియ అమలైందని వెల్లడింపు



7

## మోడీపై సీఎం వ్యాఖ్యలు ఆయన చిల్లర రాజకీయానికి నిదర్శనం

- మోడీని ప్రపంచ దేశాల అధినేతలు తమకు ఆదర్శంగా తీసుకుంటున్నాయి



2

## సింగరేణి కార్మికులకు అన్యాయం

- తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కల్వకుంట్ల కవిత
- వారసత్వ ఉద్యోగాల విషయంలో కార్మికులకు నష్టం జరుగుతోందని ఆరోపణ
- మంచిర్యాల జిల్లా కాసిపేట గనిపై 'బొగ్గుబాయి' బాట కార్యక్రమం
- గేట్ మీటింగ్‌లో ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు
- సింగరేణి పరిరక్షణ కోసం టీఆర్ఎస్, హెచ్ఎంఎస్ కలిసి పోరాటం
- పాలసీలు రూపొందించాల్సిన ప్రభుత్వమే బాధ్యత నుంచి తప్పుకుంటోందని వ్యాఖ్య
- సీఎం, డిప్యూటీ సీఎం అధికారులకు వినతులు ఇవ్వడం విచిత్రమని విమర్శ
- కార్మిక రంగాన్ని మభ్యపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ



2

## బాల్య వివాహం బతుకు ఆగంపై రాష్ట్రవ్యాప్త పోరు

- తరుణి స్వచ్ఛంద సంస్థ తో అవగాహన ఒప్పందం చేసుకున్న తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ



7

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

రాష్ట్రంలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణలను అరికట్టేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ కీలక అడుగు వేసింది. ఈ దిశగా బాలికల సాధికారత, బాల్య వివాహాల నిరోధం, మానవ అక్రమ రవాణా నిరోధం వంటి అంశాల్లో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న తరుణి స్వచ్ఛంద సంస్థతో మహిళా, శిశు సంక్షేమ శాఖ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

## ఇందిరమ్మ కృషిని గుర్తు చేస్తూ ఆదివాసీ కాంగ్రెస్ బస్ యాత్ర

- గాంధీ భవన్‌లో టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

గిరిజనులకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ చేసిన కృషిని ప్రజలకు చాటిచెప్పేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్ యాత్రను నిర్వహించనున్నట్లు టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ ప్రకటించింది. ఈ మేరకు గాంధీ



భవన్‌లోని ఇందిరా భవన్‌లో సోమవారం నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

▶ మిగతా 10లో

## ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం

- రాజ్‌భవన్ పాఠశాలలో కార్యక్రమానికి శ్రీకారం
- అల్పాహార పథకాన్ని ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించిన మంత్రి
- ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం



2

## బాధితుల సమస్యల పరిష్కారానికి అధికారులకు ఎస్పీ ఆదేశాలు

**సూర్యాపేట, వెలుతురు జూన్ 15:**

పట్టణంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ బాధితుల నుంచి వినతులు స్వీకరించారు.జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలు, ఫిర్యాదులకు సంబంధించిన వినతులను ఎస్పీకి నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను ఎస్పీ శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు జారీ చేశారు.ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.ప్రతి ఫిర్యాదును చట్టబద్ధమైన విధానంలో పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.



## 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- వాతావరణ శాఖ హెచ్చరికలపై నిరంతర నిఘా అవసరం
- విపత్తుల నిర్వహణ యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలి
- రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



7

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

వర్షాకాలం నేపథ్యంలో రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు ఎదురు కాకుండా ముందస్తుగానే అన్ని అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన తర్వాత స్పందించడం కంటే, వాటి ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి నివారణ చర్యలు తీసుకోవడం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు.గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు రెవెన్యూ, విపత్తుల నిర్వహణ యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉంచాలని మంత్రి సూచించారు.

▶ మిగతా 2లో

# ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యానికి ప్రాధాన్యం
- రాష్ట్రవ్యాప్తంగా 1.44 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి
- పోషకాహార లోపాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు
- పాఠశాలల ప్రారంభంతోనే అమల్లోకి వచ్చిన పథకం
- తొలి రోజే పుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ
- విద్యా సంవత్సరం ప్రారంభానికి ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణ ప్రభుత్వం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని అల్పాహార పథకాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. చిన్నారులు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చిన వెంటనే పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ అల్పాహార పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.44 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందనున్నారు. విద్యార్థులలో పోషకాహార లోపాలను తగ్గించడంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.మరోవైపు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజే విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ అందేలా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు విద్యా సామగ్రి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

విద్యా రంగంలో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమంపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్న ప్రభుత్వం, అల్పాహార పథకం అమలు ద్వారా ప్రభుత్వ పాఠశాలల పట్ల మరింత ఆకర్షణ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై...

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పంచాయతీ భవనాలు లేని గ్రామాల జాబితా సిద్ధం చేసి వెంటనే నిర్మాణ కార్యాచరణ ప్రారంభించాలని పంచాయతీరాజ్ శాఖను సీఎం ఆదేశించారు. అన్ని పాఠశాల భవనాలపై సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.విద్య, వైద్య రంగాల్లో ఫేషియల్ రికగ్నిషన్ ఆధారిత హాజరు విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు. పాఠశాలల నుంచి ఆసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో ఇదే విధానం అమలు చేయాలని ఆదేశించారు.జిల్లాల వారీగా ప్రత్యేక సమీక్షలు నిర్వహించాలని సీఎం సూచించారు. ప్రతి జిల్లాకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించి 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలును సమీక్షించాలని చెప్పారు. అలాగే జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీగా పథకాల లబ్ధిదారుల వివరాలు డ్యాష్‌బోర్డులో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.తాను సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీల అమలుపై కూడా సమగ్ర నివేదిక ఇవ్వాలని ప్లానింగ్ విభాగాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# మెట్రో విస్తరణను అడ్డుకుంటున్న బీఆర్ఎస్, బీజేపీ



- సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణలు
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వైఖరిపై సీఎం తీవ్ర విమర్శలు
- మెట్రో ఫేజ్-2 ఆలస్యానికి బీఆర్ఎస్, బీజేపీయే కారణమని విమర్శ
- రుణాల మంజూరులో జాప్యం వల్లే విస్తరణ నిలిచిపోయిందని వ్యాఖ్య
- రూ.40 వేల కోట్లతో మెట్రో విస్తరణకు రాష్ట్రం సిద్ధమని వెల్లడి
- కేంద్రం భాగస్వామ్యం లేకుండానే ప్రాజెక్టు చేపట్టేందుకు సిద్ధమన్న ప్రభుత్వం
- కనీసం ఎన్‌వోసీ ఇవ్వాలని కేంద్రాన్ని కోరిన రాష్ట్రం
- రాజకీయ లాభనష్టాల కోసమే మెట్రో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఆరోపణ
- కేటీఆర్ సూచనల మేరకే కిషన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శ
- అహ్మదాబాద్, విశాఖకు అనుమతులు.. హైదరాబాద్‌కు ఎందుకు లేవని ప్రశ్న
- తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం వ్యాఖ్య

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడంతో ప్రాజెక్టు ముందుకు సాగడం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మెట్రో విస్తరణను భారతీయ జనతా పార్టీ, బీఆర్ఎస్ కలిసి అడ్డుకుంటున్నాయని విమర్శించారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.మెట్రో విస్తరణ ప్రతిపాదించిన ప్రాంతాలన్నీ బీజేపీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనే ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టుపై రాజకీయాలు చేయడం సరికాదన్నారు. సమస్యలపై చర్చించేందుకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలుద్దామని ప్రయత్నించినప్పటికీ సమయం ఇవ్వడం లేదని ఆరోపించారు.మెట్రో విస్తరణకు అవసరమైన రుణాల మంజూరు విషయంలో కేంద్రం సహకరించలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. రుణం బదిలీ కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని ఆరోపిస్తూ, ఈ అంశంపై ఆయన స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మెట్రో విస్తరణకు అవసరమైన నిధుల విడుదలపై బాధ్యత తీసుకుని మాట్లాడాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రెండో దశ ప్రాజెక్టుకు రూ.40 వేల కోట్ల వరకు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉందని సీఎం వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక భాగస్వామ్యం లేకపోయినా ప్రాజెక్టును అమలు చేసేందుకు తాము సిద్ధమని, ఇందుకు అవసరమైన అనుమతులు మాత్రమే ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.రుణాలు మంజూరు చేయకపోయినా కనీసం నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) అయినా ఇప్పించాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. మెట్రో ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు, సహకారం అందిస్తే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సన్మానించేందుకు కూడా సిద్ధమని వ్యాఖ్యానించారు.మెట్రో విస్తరణ విషయంలో రాజకీయ కుట్ర జరుగుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా ప్రయోజనం చేకూరుతుందనే కారణంతోనే ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య అవగాహన ఉందని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభావంతోనే కిషన్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని సీఎం ఆరోపించారు. కేటీఆర్ సూచనల మేరకే కేంద్రమంత్రి పనిచేస్తున్నారని, మెట్రో ప్రాజెక్టు విషయంలో జరుగుతున్న జాప్యానికి వారిద్దరే కారణమని పేర్కొన్నారు. కేటీఆర్ కుట్రలను కిషన్‌రెడ్డి అమలు చేస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా రవాణా వ్యవస్థలను ప్రోత్సహించాలని చెబుతున్నారని, అదే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మెట్రో విస్తరణ చేపట్టాలని చూస్తుంటే కేంద్రం ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు. ప్రధాని సూచనలను అమలు చేయడానికే తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు.మెట్రో తొలి దశ ప్రాజెక్టును కేంద్రం స్వాధీనం చేసుకోవాలనుకుంటే తమకు అభ్యంతరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా ఫేజ్–2 నిర్మాణంపైనే దృష్టి సారించిందన్నారు. అహ్మదాబాద్, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులకు కేంద్రం అనుమతులు, నిధులు మంజూరు చేసినప్పుడు హైదరాబాద్ విషయంలో ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు.ఈ పరిణామాలన్నీ తెలంగాణపై కేంద్రం చూపుతున్న వివక్షకు నిదర్శనమని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. నగర అభివృద్ధి, ప్రజా రవాణా సదుపాయాల విస్తరణకు అవసరమైన మెట్రో ప్రాజెక్టుకు తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందాన్ని స్వాగతించిన మోదీ

- యుద్ధ ప్రభావంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు దెబ్బతిన్నాయని వ్యాఖ్య
- అనేక దేశాల్లో ప్రాణనష్టం సంభవించిందని ఆవేదన
- ట్రంప్ ప్రకటనను ధ్రువీకరించిన టెహ్రాన్
- జూన్ 19న స్విట్జర్లాండ్‌లో అధికారిక ఒప్పందంపై సంతకాలు
- హర్మూజ్ జలసంధి, చమురు ఆంక్షలపై ఏకాభిప్రాయం కుదిరినట్లు సమాచారం

**ఢిల్లీ వెలుతురు జూన్ 15:**

అమెరికా–ఇరాన్ మధ్య కుదిరిన శాంతి ఒప్పందాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలకు ముగింపు పలికే దిశగా ఇరు దేశాలు ఒక అంగీకారానికి రావడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో ప్రధాని తన అభిప్రాయాన్ని వెల్లడించారు.పశ్చిమాసియాలో కొనసాగిన ఘర్షణల ప్రభావం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్రంగా పడిందని మోదీ పేర్కొన్నారు. యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రాణనష్టం సంభవించడంతో పాటు వాణిజ్య కార్యకలాపాలు కూడా దెబ్బతిన్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికా, ఇరాన్ శాంతి దిశగా ముందడుగు వేయడం స్వాగతించదగ్గ విషయమని అభిప్రాయపడ్డారు.ఈ ఒప్పందం ద్వారా పశ్చిమాసియాలో శాంతి, స్థిరత్వాలను పునరుద్ధరించే అవకాశాలు మెరుగుపడతాయని భారత్ విశ్వసిస్తోందని ప్రధాని తెలిపారు. అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో స్వేచ్ఛా నౌకాయానానికి, ప్రపంచ వాణిజ్యానికి భరోసా కల్పించడంలో ఈ పరిణామం కీలకంగా మారుతుందని పేర్కొన్నారు.అంతే కాకుండా, ప్రస్తుతం కుదిరిన అంగీకారం శాశ్వత పరిష్కారానికి తొలి అడుగుగా నిలవాలని మోదీ ఆకాంక్షించారు. మిగిలిన కీలక అంశాలపైనా ఇరు దేశాలు సానుకూల చర్చలు జరిపి సుస్థిరమైన తుది ఒప్పందానికి చేరుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కాగా, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. ఈ ప్రకటనను ఇరాన్ రాజధాని టెహ్రాన్ కూడా ధ్రువీకరించింది.ఇరు దేశాల మధ్య కుదిరిన ఈ అవగాహన ఒప్పందంపై స్విట్జర్లాండ్ వేదికగా జూన్ 19న అధికారిక సంతకాలు జరగనున్నట్లు సమాచారం. హర్మూజ్ జలసంధిలో అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని తొలగించడం, ఆ సముద్ర మార్గాన్ని పూర్తిస్థాయిలో తెరవడం, ఇరాన్ చమురుపై అమలులో ఉన్న కొన్ని ఆంక్షల విషయంలో సడలింపులు వంటి అంశాలపై ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు అంతర్జాతీయ వర్గాలు పేర్కొంటున్నాయి.ప్రపంచ ఇంధన సరఫరా, అంతర్జాతీయ వాణిజ్యం, ప్రాంతీయ భద్రత పరంగా ఈ ఒప్పందం కీలక మలుపుగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. పశ్చిమాసియాలో శాంతి నెలకొంటే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలకు కూడా ఊరట లభించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మోడీపై సీఎం వ్యాఖ్యలు ఆయన చిల్లర రాజకీయానికి నిదర్శనం

- సంగప్ప, బీజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

ప్రదానమంత్రి నరేంద్ర మోడీని విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మి వేయడం అని గుర్తుంచుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిపై బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప మండిపడ్డారు. వరుసగా మూడు సార్లు ప్రధానికి ఎన్నికై, అత్యధిక రోజులు అంటే నెహ్రూ రికార్డును బద్దలు కొట్టి 4399 రోజుల మార్కును దాటిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదని సంగప్ప చెప్పారు. ప్రపంచ దేశాల అధినేతలు నరేంద్ర మోడీని తమ మెంటర్ గా, తమకు ఆదర్శంగా భావిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి ఆయనపై వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అని సంగప్ప అన్నారు.రోజు రోజుకు రాష్ట్ర ప్రభుత్వంపైనా, తనపైనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగిపోతుండటంతో సీఎం రేవంత్ రెడ్డికి మతిభ్రమిస్తోందని, అందుకే బిజెపి నేతలపై అవాకులు చవాకులు పేలుతున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప ఆరోపించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైనా, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచదర్ రావుపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను సంగప్ప తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రకటించిన 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం కావడంతో గ్రామం నుంచి పట్టణం దాకా ప్రజలు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన అన్నారు. పైగా వర్షాలకు వరి ధాన్యం తడిసి పోవడం, రైతులకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం కావకడం, హైదరాబాద్ సహా పట్టణాల్లో వర్షాకాలానికి చేసుకోవల్సిన ఏర్పాట్లు చేయకపోవడంతో జనం రాష్ట్ర ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని సంగప్ప చేప్పారు. చిన్నపాటి వర్షానికే హైదరాబాద్ నగరం అతలాకుతలం అయిందని, గంటల తరబడి నగరవాసులు ట్రాఫిక్ లో నరకం చూశారని ఆయన అన్నారు. వీటన్నిటికి సమాధానం చెప్పలేక సీఎం రేవంత్ రెడ్డి బిజెపి పై బురద చల్లి ప్రజల మైండ్ ను డైవర్ట్ చేయాలని చూస్తున్నారని సంగప్ప అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వాలు తమకు కావల్సిన నిధుల కోసం కాని, గ్రాంట్స్ కోసం కాని, రుణాల కోసం కాని అర్జీ పెట్టుకోవడానికి ఒక పద్ధతి ఉంటుందని ఆయన చెప్పారు. ప్రెస్ మీట్లలో డిమాండ్ చేస్తే కేంద్ర ప్రభుత్వం భయపడి పోయి నిధులు ఇవ్వరన్న విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని సంగప్ప పేర్కొన్నారు.ప్రధానమంత్రి అపాయింట్ మెంట్ ఎప్పుడు కావాలంటే అప్పుడు సీఎం రేవంత్ రెడ్డికి దొరుకుతుందని, ఇక కేంద్ర మంత్రుల దగ్గరికైతే ఆయన వాకిన్ లో వెళ్తున్నారని సంగప్ప గుర్తుచేశారు. అలాంటప్పుడు మీకు కావల్సిన దాన్ని మీరు అక్కడ అడుక్కోవచ్చని ఆయన అన్నారు. కేవలం ఉద్దేశపూర్వకంగానే కిషన్ రెడ్డి పై రేవంత్ బట్ట కాల్చి మీద వేస్తున్నారని దుయ్యబట్టారు.ఇక బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచదర్ రావుపై సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యాంగా మాట్లాడరని సంగప్ప మండిపడ్డారు. కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపికి రాంచందర్ రావు రాష్ట్ర అధ్యక్షుడన్న విషయాన్ని సీఎం రేవంత్ మరచిపోవద్దని సంగప్ప గుర్తుచేశారు. పైగా ఆయన మాటలు ఒక కులాన్ని కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు దేశమంతా.

# నావికుల మృతిపై కేంద్రం మౌనం దారుణం: రాహుల్, ఖర్గే

- క్షమాపణ చెప్పకుండానే హెచ్చరికలు జారీ చేయడం సరికాదని వ్యాఖ్య
- సార్వభౌమ దేశం ఇలాంటి భాషను సహించదన్న కాంగ్రెస్ ఎంపీ
- అమెరికా ఆదేశాలను కేంద్రం పాటిస్తోందని విమర్శ
- భారత గౌరవాన్ని కాపాడడంలో మోదీ విఫలమయ్యారని ఆరోపణ
- ముగ్గురు నావికుల మృతిపై ప్రధాని స్పందించలేదని ఖర్గే విమర్శ
- మూడు రోజులైనా సంతాప ప్రకటన చేయలేదని ఆక్షేపణ
- జాతీయ ప్రయోజనాలను కేంద్రం తాకట్టు పెడుతోందని ఆరోపణ
- 'విశ్వగురు' ప్రచారంతో వాస్తవాలను కప్పిపుచ్చుతున్నారని వ్యాఖ్య

**ఢిల్లీ వెలుతురు జూన్ 15:**

ఒమన్ తీరంలో భారత నావికుల మృతిపై కేంద్ర ప్రభుత్వం స్పందించిన తీరును కాంగ్రెస్ అగ్రనేతలు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ ఘటనపై అమెరికా క్షమాపణలు చెప్పకపోగా, భారత్‌ను ఉద్దేశించి హెచ్చరికలు జారీ చేయడం ఆందోళనకరమని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు.ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ, ముగ్గురు భారతీయుల మృతిపై కనీసం సంతాపం కూడా వ్యక్తం చేయని అమెరికా, తన సైనిక ఆదేశాలను వెంటనే అమలు చేయాలని భారత్‌కు సూచించడం సమంజసం కాదన్నారు. ప్రపంచంలో ఏ సార్వభౌమ దేశమైనా ఇలాంటి వ్యాఖ్యలను సహించదని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వైఖరిపై గట్టిగా స్పందించాల్సిన సమయంలో మౌనంగా ఉన్నారని రాహుల్ విమర్శించారు. రాజీ పడే నాయకత్వం దేశ గౌరవాన్ని కాపాడలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయుడిగా ఉండటం దురదృష్టకరంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. భారతీయ నావికులు మరణించి మూడు రోజులు గడిచినా, వారి మృతిపై ప్రధాని మోదీ నుంచి కనీస సంతాప సందేశం లేదా బహిరంగ ప్రకటన రాకపోవడం బాధాకరమన్నారు.దేశ ప్రతిష్ఠ, సార్వభౌమాధికారాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంతగా దిగజార్చిందో చెప్పేందుకు ఇప్పుడు ప్రత్యేక ఉదాహరణలు అవసరం లేదని ఖర్గే పేర్కొన్నారు. జాతీయ ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం రోజువారీగా తాకట్టు పెడుతోందని ఆరోపించారు.'విశ్వగురు' అనే ప్రచారంతో వాస్తవ పరిస్థితులను కప్పిపుచ్చే ప్రయత్నం జరుగుతోందని ఖర్గే విమర్శించారు. విదేశాంగ విధానంలో దేశ గౌరవం, భద్రత, భారతీయుల ప్రాణాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు.ఒమన్ తీర ఘటనపై కేంద్ర ప్రభుత్వం పూర్తి వివరాలను వెల్లడించడంతో పాటు, మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన అంశాలపై అమెరికా ప్రభుత్వంతో స్పష్టమైన చర్చలు జరపాలని కోరారు.

# సింగరేణి కార్మికులకు అన్యాయం

- సింగరేణి ప్రైవేటీకరణకు కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన
- అండర్ గ్రౌండ్ గనుల భవిష్యత్‌పై ఆందోళన వ్యక్తం
- కార్మికుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిక

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

వారసత్వ ఉద్యోగాల అంశంలో సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. మంచిర్యాల జిల్లా మందమర్రి ప్రాంతంలోని కాసిపేట గనిపై నిర్వహించిన 'బొగ్గుబాయి' బాట కార్యక్రమంలో భాగంగా జరిగిన గేట్ మీటింగ్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు.సింగరేణి కార్మికుల సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై సరైన దృష్టి సారించడం లేదని కవిత ఆరోపించారు. ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాల విషయంలో కార్మిక కుటుంబాలకు న్యాయం జరగాల్సి ఉండగా, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందన్నారు.సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్)తో పాటు హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు. సంస్థ భవిష్యత్తును కాపాడేందుకు కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు.పాలసీలు రూపొందించి అమలు చేయాల్సిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులే అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం ఆశ్చర్యకరమని కవిత వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నవారే సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాల్సి ఉండగా, బాధ్యతలను ఇతరులపై నెట్టివేస్తూ కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.సింగరేణి సంస్థను క్రమంగా ప్రైవేటీకరణ దిశగా నడిపించే కుట్రలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. ప్రభుత్వ విధానాలు కొనసాగితే సంస్థ భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికుల ప్రయోజనాల కంటే ప్రైవేటు సంస్థలకు లాభం చేకూర్చే నిర్ణయాలు తీసుకుంటున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రత్యేకించి అండర్ గ్రౌండ్ గనుల పరిరక్షణ అత్యంత అవసరమని కవిత అన్నారు. భూగర్భ గనులు సింగరేణి చరిత్రలో కీలక భాగమని, వాటి కొనసాగింపుకు ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు. గనుల మూసివేత లేదా కార్యకలాపాల తగ్గింపు వల్ల వేలాది మంది కార్మికుల జీవనోపాధి దెబ్బతింటుందని హెచ్చరించారు.అండర్ గ్రౌండ్ మైన్లను కాపాడుకోవడం కోసం హింద్ మజ్దూర్ సభతో కలిసి ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. కార్మికుల హక్కులు, సింగరేణి సంస్థ భవిష్యత్తు, వారసత్వ ఉద్యోగాల పరిరక్షణ కోసం అవసరమైతే మరింత ఉధృతంగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.సింగరేణి కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సంస్థ పరిరక్షణకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సంస్థ అభివృద్ధి అంశాల్లో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.



**వర్షాకాలానికి ముందస్తు సన్నద్ధత..**

**నీటమునిగే ప్రాంతాలపై సంయుక్త తనిఖీలు**

**హైదరాబాద్, వెలుతురు జూన్ 15:**

వర్షాకాలంలో నీటిమునిగే సమస్యలను నివారించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకునేందుకు హైడ్రా, ట్రాఫిక్ పోలీస్, జీహెచ్ఎంసీ అధికారులు రాజేంద్రనగర్, శంషాబాద్ ప్రాంతాల్లో సంయుక్త తనిఖీలు నిర్వహించారు. హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్ ఆధ్వర్యంలో రామ్‌దేవ్ బాబా వాటర్‌లాగింగ్ పాయింట్‌తో పాటు పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నం. 191, 265 ప్రాంతాలను పరిశీలించారు. వర్షపు నీటి పారుదల వ్యవస్థ, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ల సామర్థ్యాన్ని సమీక్షించారు. డ్రెయిన్లలో పేరుకుపోయిన మట్టి, ప్లాస్టిక్ వ్యర్థాలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. కీలక ప్రాంతాల్లో అధిక సామర్థ్యం గల డీవాటరింగ్ పంపులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భారీ వర్షాల సమయంలో ట్రాఫిక్ మళ్లింపులు, అత్యవసర బృందాల ఏర్పాటుపై సూచనలు చేశారు. హైడ్రా, జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసుల మధ్య 24 గంటల సమన్వయ వ్యవస్థ అమలు చేయనున్నారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ సౌకర్యాలే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు.

# జాతీయ స్థాయి కరాటే ఫైటర్స్

- విద్యార్థిని విద్యార్థులను, కోచులను ప్రత్యేకంగా అభినందించిన తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ బి మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**



ఈనెల 4 నుండి 7 వరకు డెహ్రాడూన్ ఉత్తరకాండలో Kio ఆధ్వర్యంలో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ 2026 న నిర్వహించడం జరిగినది దానికి తెలంగాణ రాష్ట్రం నుండి సెలక్షన్ ఆయి సబ్ జూనియర్, క్యారెట్, జూనియర్ విద్యార్థిని విద్యార్థులు వివిధ కేటగిరీలలో పాల్గొని 2 గోల్డ్ 4 సిల్వర్ 5 బ్రాంచ్ మెడల్స్ స్టేట్ నుండి మొదటిసారిగా 11 మెడల్స్ సాధించినట్లు స్టేట్ జనరల్ సెక్రెటరీ మల్యాల రామస్వామి గారు తెలిపారు విద్యార్థిని విద్యార్థులను మరియు కోచులను ప్రత్యేకంగా తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్ బి మహేష్ కుమార్ గౌడ్ పిసిసి అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారు.

# 18న జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"

- ఉదయం 10 గంటలకు గన్ పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభం

**హైదరాబాద్, వెలుతురు జూన్ 15:**



జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18వ తేదీన జర్నలిస్టుల ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు. సోమవారం రోజున ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటు వివిధ పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగా చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు.

చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని,అడ్వ ర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు.

అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవి) న్యూస్ ఛానళ్ళకు ఆక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, డిమాండ్ చేశారు.

జర్నలిస్టులకు ఇళ్ళస్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.

అదే విధంగా సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రధాన మంత్రి చనిపోయిన కుటుంబాలను ఎప్పుడు కలుస్తారు

- పి.ప్రసన్నకుమార్ శర్మ
- ప్రధాన కార్యదర్శి
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ*

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

దేశంలో ఉన్న మధ్యతరగతి కుటుంబాల వారు వారి కుటుంబాల పోషణ కొసం వారి కుటుంబాల ను వదిలి విదేశాల్లో పని చేయడం ద్వారా తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి చనిపోయిన వారిని ప్రదాని పరామర్శించక పోవడం శోచనీయం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రస న్నకుమార్ శర్మ ఆవేదన వ్యక్తంచేశారు.హి మాచల్ ప్రదేశ్‌కు చెందిన ఆదిత్య శర్మ గారికి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివానంద్ చౌరాసియా గారికి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పట్నాల సురేష్ గారికి నేను ఘన నివాళులు అర్పిస్తున్నాను.ఒమన్ గల్ఫ్‌లో జరిగిన దాడిలో ఈ ముగ్గురు ధైర్యవంతులైన భారతీయ నావికులను అమెరికా క్రూరంగా హత్య చేసింది. మేము బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తున్నాము. వారికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది.నావికుల మాటల ప్రకారం అక్కడ భారతీయులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయి. అయితే దేశ ప్రధానమంత్రి ఈ తీవ్రమైన పరిస్థితికి దూరంగా ఉంటూ, విదేశాల్లో ఆత్మీయ సమావేశాలు, నృత్య-సంగీత కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆనంది స్తున్నారు.

**మా డిమాండ్లు:**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు తమ మౌనాన్ని వీడి, దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించి ఈ ఘటనపై సంతాపం వ్యక్తం చేయాలి. అలాగే బాధిత కుటుంబాలతో మాట్లాడాలి.మోదీ ప్రభుత్వం అమెరికా ఎదుట తన గట్టి అభ్యంతరాన్ని నమోదు చేయాలి. అమెరికాతో క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేయాలి. అవస రమైతే, అమెరికాకు తగిన గుణపాఠం చెప్పేందుకు అందుబాటులో ఉన్న అన్ని దౌత్యపరమైన మార్గాలను వినియో గించాలి.సముద్ర ప్రాంతాల్లో ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న భారతీయుల భద్రతను సమీక్షించాలి. సాధ్యమైన చోట్ల వారిని స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలి.ఒక భారతీయ నావికుడు



మరణించి, అతని మృతదేహం చాలా కాలం పాటు ఓ వాణిజ్య నౌకపై ఉండిపో వడంతో, ఆ నౌక కెప్టెన్ ప్రపంచం ముందు సహాయం కోరాల్సిన పరిస్థితి రావడం అత్యంత బాధాకరం. పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తమైన తర్వాతే చర్యలు ప్రారంభమయ్యాయి.కాంగ్రెస్ పార్టీ ఆదిత్య శర్మ గారు, శివానంద్ చౌరాసియా గారు, పట్నాల సురేష్ గారి శోకసంతప్త కుటుంబాలకు అండగా నిలుస్తుంది. అలాగే భారతదేశానికి చెందిన ధైర్యవం తమైన నావికుల సమాజానికి మా పూర్తి మద్దతు ఉంటుంది. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ఈ అంశంపై ఎంత ఎక్కువ కాలం మౌనం పాటిస్తే, అంత ఎక్కువగా దేశ సార్వభౌమత్వం, గౌరవం మరియు స్వాతంత్ర్యానికి భంగం కలుగుతుంది. కాబట్టి మనం మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి అని ఆయన అన్నారు.

# కేంద్రం పంటలు ఎందుకు కొనడం లేదు?

- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్న
- మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో మంత్రి సమీక్ష
- కనీస మద్దతు ధరపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన తుమ్మల
- రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్
- గిట్టుబాటు ధర వస్తుందనే ఆశతో రైతులు సాగు చేశారన్న మంత్రి

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కల్పిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, రైతులు పండించిన పంటలను ఎందుకు కొనుగోలు చేయడం లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రశ్నించారు. గిట్టుబాటు ధర లభిస్తుందనే నమ్మకంతో రైతులు సాగు చేసినప్పటికీ, ప్రస్తుతం వారికి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.హైద



రాబాద్‌లోని టీజీ మార్క్‌ఫెడ్ కార్యాలయంలో మొక్కజొన్న కొనుగోళ్ల అంశంపై ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న దిగుబడులు, మార్కెట్ పరిస్థితులు, కొనుగోలు కేంద్రాల పనితీరు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన తుమ్మల నాగేశ్వరరావు, రైతులకు కనీస మద్దతు ధర కల్పించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. పంటల కొనుగోలు విషయంలో కేంద్రం స్పష్టమైన విధానం అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, అనుకున్న స్థాయిలో కొనుగోళ్లు జరగడం లేదని విమర్శించారు.మొక్కజొన్న రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పంట సాగు చేశారని, మార్కెట్‌లో కనీస ధరలు వస్తాయనే ఆశతో ఉత్పత్తిని సిద్ధం చేశారని చెప్పారు. అయితే కొనుగోళ్లలో జాప్యం, ధరల అనిశ్చితి కారణంగా రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు.రైతులు ఇప్పటికే సేకరించి నిల్వ ఉంచిన పంటలను కేంద్ర ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని తుమ్మల డిమాండ్ చేశారు. కొనుగోళ్లలో ఆలస్యం కొనసాగితే రైతులపై అదనపు భారం పడుతుందని, నిల్వ వ్యయాలు పెరగడంతో పాటు నష్టాలు కూడా ఎదురయ్యే ప్రమాదం ఉందన్నారు.వ్యవసాయ రంగం దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్న మంత్రి, రైతుల ప్రయోజ నాలను కాపాడే విషయంలో కేంద్రం మరింత బాధ్యతా యుతంగా వ్యవహరించాలని కోరారు. కనీస మద్దతు ధర ప్రకటించడం మాత్రమే కాకుండా, ఆ ధరకు పంటలను కొనుగోలు చేసేలా సమర్థవంతమైన వ్యవస్థను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా చర్యలు తీసుకోవాలని, మొక్కజొన్నతో పాటు ఇతర పంటల కొనుగోళ్ల విషయంలో కూడా కేంద్ర ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని తుమ్మల నాగేశ్వ రరావు డిమాండ్ చేశారు. రైతుల ఆర్థిక భద్రత, వ్యవసాయ రంగ స్థిరత్వం కోసం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

# రుచుల రాజధాని.. హైదరాబాద్‌కు జాతీయ స్థాయి గుర్తింపు!

- ఇండియా టుడే టూరిజం అవార్డ్స్‌లో తెలంగాణకు దక్కిన స్థానం
- నేషనల్ కలినరీ డెస్టినేషన్ గా హైదరాబాద్‌కు అవార్డు
- గోవాలో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**గోవా వెలుతురు జూన్ 15:**

దేశవ్యాప్తంగా పర్యాటక రంగంలో తెలంగాణా మరో అరుదైన ఘనతను సాధించింది. తనదైన ప్రత్యేక వంటకాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరం, తాజాగా 'నేషనల్ కలినరీ డెస్టినేషన్' (ఉత్తమ పాకశాస్త్ర గమ్యస్థానం) అవార్డును కైవసం చేసుకుంది. సోమవారం గోవా వేదికగా జరిగిన ఇండియా టుడే టూరిజం సదస్సులో ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రకటించారు.ఈ అవార్డును తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, ఇండియా టుడే గ్రూప్ చైర్మన్ అండ్ ఎడిటర్-ఇన్-చీఫ్ అరుణ్ పూరీ, ఇండియా టుడే గ్రూప్ ఎడిటోరియల్ డైరెక్టర్ (పబ్లిషింగ్) రాజ్ చెంగప్ప, దేశంలోని వివిధ రాష్ట్రాల పర్యాటక మంత్రులు, విధాన రూపకర్తలు, పర్యాటక రంగ నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, హైదరాబాద్‌కు లభించిన ఈ గౌరవం నగరానికి ఉన్న గొప్ప ఆహార వారసత్వానికి, తెలంగాణ పర్యాటక రంగం సాధిస్తున్న ప్రగతికి ప్రతీక అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హైదరాబాదీ బిర్యానీ, ఇరానీ చాయ్, తెలంగాణ సంప్రదాయ వంటకాలు దేశ విదేశాల నుంచి వచ్చే పర్యాటకులను విశేషంగా ఆకర్షి స్తున్నాయని తెలిపారు.ఈ గుర్తింపు తెలంగాణను వారసత్వ సంపద, సంస్కృతి, ఆతిథ్య మర్యాదలు, సంప్రదాయ ఆహార సంస్కృతికి నిలయంగా ఉన్న ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా మరోసారి నిలబె ట్టిందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం వారసత్వ పర్యాటక కేంద్రాలు, ఎకో-టూరిజం సర్క్యూట్లు,



ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలు, అడ్వెంచర్ టూరిజం గమ్యస్థానాలు, సాంస్కృతిక ఆకర్షణలను ప్రోత్సహించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు.తెలంగాణలో పర్యాటకుల రాకపోకలు గణనీయంగా పెరుగుతున్నాయని, వారసత్వ, ఎకో, వైద్య, ఆధ్యాత్మిక, కలినరీ పర్యాటక రంగాలపై ఆసక్తి మరింత పెరుగుతోందని మంత్రి పేర్కొన్నారు. పర్యాటక మౌలిక సదుపాయాల బలోపేతం, మెరుగైన అనుసంధానం, సందర్శకులకు మరింత మెరుగైన అనుభూతి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రపంచంలోని ప్రముఖ ఆహార నగరాల జాబితాలో హైదరాబాద్ స్థానం దక్కించుకున్న నేపథ్యంలో ఈ అవార్డు నగర ఖ్యాతిని మరింత పెంచిందన్నారు. దేశంలోని ప్రముఖ ఆహార పర్యాటక గమ్యస్థానాల్లో హైదరాబాద్ ఒకటిగా తన ప్రత్యేక గుర్తింపును మరింత బలపరుచు కుందని చెప్పారు.ఈ అవార్డును తెలంగాణ ప్రజలకు, పర్యాటక, ఆతిథ్య రంగాలకు చెందిన భాగస్వాములందరికీ అంకితం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ గుర్తింపు తెలంగాణను దేశంలోని అగ్రశ్రేణి పర్యాటక గమ్యస్థానాల్లో ఒకటిగా తీర్చిదిద్దే ప్రయత్నాలను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు.భారతదేశంలో పర్యాటక ప్రోత్సాహం, గమ్యస్థానాల అభివృద్ధి, సందర్శకుల అనుభవాలను మెరుగుపర చడంలో విశిష్ట కృషి చేసిన రాష్ట్రాలు, సంస్థలు, పర్యాటక రంగ భాగ స్వాములకు ఇండియా టుడే టూరిజం అవార్డ్స్ ప్రదానం చేస్తారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో ప్రజల చెంతకు ప్రభుత్వం: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, వెలుతురు జూన్ 15:**

మార్చి 16 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా సాగిన 99 రోజుల 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం ప్రజా కేంద్రీకృత ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత దగ్గర చేసిందని, క్షేత్రస్థాయిలో పరిపాలనను ఎంతగానో మెరుగుపరిచిందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఈ 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమ ఫలితాలపై శాఖల వారీగా సీఎం సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ ప్రజా మహోత్సవంలో చురుగ్గా పాల్గొన్న విభాగాలను అభినందించిన ముఖ్యమంత్రి.. ప్రభుత్వం విధించిన తప్పనిసరి క్షేత్రస్థాయి పర్యటనలను నిర్లక్ష్యం చేసిన అధికారులు, జిల్లా కలెక్టర్లను గుర్తించి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించడం సంచలనంగా మారింది.

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని అన్ని శాఖలను



సీఎం ఆదేశించారు. గ్రామస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను డాక్యుమెంట్ చేయడంతో పాటు, అక్కడ లేవనెత్తిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా చేపట్టిన అభివృద్ధి పనులు, శంకుస్థాపనలు, సృష్టించిన ఆస్తుల రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ శాఖపై ప్రత్యేక దృష్టి సారించిన రేవంత్ రెడ్డి.. సొంత భవనాలు లేని గ్రామ పంచాయతీల జాబితాను సిద్ధం చేసి, వాటి నిర్మాణానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

# యువత కలలను నాశనం చేస్తున్నారు: రాహుల్ గాంధీ

- పేపర్ లీకేజీలపై కోటాలో భారీ ఆందోళనకు పిలుపు

**న్యూఢిల్లీ, వెలుతురు జూన్ 15:**

దేశంలో వరుసగా జరుగుతున్న పరీక్షల పేపర్ లీకేజీలు, రద్దవుతున్న పరీక్షలు, నియామకాల జాప్యంతో లక్షలాది మంది యువతీ యువకుల కలలు కుప్పకూలిపోతున్నాయని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ విఫల విధానాల వల్ల దేశంలోని విద్యార్థులు, ఉద్యోగార్థులు తీవ్రమైన అభద్రతాభావంలో మగ్గిపోతు న్నారని మండిపడ్డారు. ఈ వ్యవస్థాగత లోపాలకు వ్యతిరేకంగా, యువత ఆకాంక్షలను కాపాడేందుకు జూన్ 17న రాజస్థాన్‌లోని ప్రముఖ విద్యా హబ్ 'కోటా' నగరంలో నిర్వహించబోయే భారీ బహిరంగ నిరసన ప్రదర్శన 'ఛాత్రోం కీ గూంజ్' లో దేశవ్యాప్త విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పాలకులపై పదునైన విమర్శలతో విరుచుకుపడ్డారు. దేశంలో ప్రతిభ ఉండి,



రాత్రింబవళ్లు కష్టపడే యువతకు అవకాశాలు దక్కకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కేవలం కలలు కన్నందుకే ఇవాళ యువత శిక్ష అను భవిస్తోంది. ఒక్క పేపర్ లీక్ అయినా, ఒక్క పరీక్ష రద్దయినా, ఒక నోటిఫికేషన్ నిలిచిపోయినా.. అది కేవలం ఒక పరిపాలనా లోపం మాత్రమే కాదు, అదొక నిరుద్యోగి జీవితాన్ని, భవిష్యత్తును ఖూనీ చేయడమే" అని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. యువత కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాల్సింది పోయి, నేడు తీవ్ర నిరాశ, నిస్సహాయత మాత్రమే మిగులుతున్నాయని దుయ్యబట్టారు.పాలకులు ప్రజల బాధలను విననప్పుడు, ప్రజల గొంతుక మరింత గట్టిగా వినబడాల్సిన అవసరం ఉందని రాహుల్ స్పష్టం చేశారు. విద్యావంతులైన యువతంతా ఏకతాటిపైకి వచ్చి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తు కోసం ప్రారంభమవుతున్న ఈ జాతీయ ఉద్యమం జూన్ 17న కోటా నగరంలోని దసరా మైదానంలో గల 'శ్రీరామ్ రంగమంచ్' వేదికగా ప్రారంభమై, ఆ తర్వాత దేశంలోని అన్ని ప్రాంతాలకూ విస్తరిస్తుందని వెల్లడించారు.

లక్షలాది మంది విద్యార్థులు పోటీ పరీక్షల కోసం తయారయ్యే కోటా నగరాన్ని ఈ ఉద్యమ ప్రారంభ వేదికగా ఎంచుకోవడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా చేపట్టబోయే "సేవ్ ఎడ్యుకేషన్, సేవ్ యువర్ ఫ్యూచర్" అనే సుదీర్ఘ పోరాటానికి ఈ కోటా సభే తొలి అడుగు కాబోతోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# తెలంగాణ వచ్చింది... కానీ పాలమూరుకు న్యాయం జరిగేది.. ఎప్పుడు?

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనిమిది దశాబ్దాలు గడిచిపోయాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కూడా పన్నెండు సంవత్సరాలు పూర్తికావొస్తున్నాయి. అయినప్పటికీ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, ప్రజల నోట "పాలమూరు"గా ప్రసిద్ధి చెందిన ఈ నేల, ఇంకా తన ప్రాథమిక హక్కుల కోసం ఎదురుచూడాల్సి వస్తుండటం బాధాకరమైన వాస్తవం. ఎన్నో ఉద్యమాలకు కేంద్రబిందువుగా నిలిచిన ఈ ప్రాంతం, అనేక రాజకీయ నాయకులను దేశానికి అందించిన ఈ నేల, ఇప్పటికీ సాగునీరు, ఉపాధి, సమాన అభివృద్ధి కోసం ఎదురు చూస్తుండటం తెలంగాణ అభివృద్ధి నమూనాపై సహజంగానే ప్రశ్నలు లేవనెత్తుతోంది.పాలమూరు చరిత్రను పరిశీలిస్తే ఇది కేవలం ఒక భౌగోళిక ప్రాంతం మాత్రమే కాదని స్పష్టమవుతుంది. తెలంగాణ రాజకీయ, సామాజిక చరిత్రలో ఈ ప్రాంతానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. స్వతంత్ర హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ప్రజాస్వామ్య ముఖ్యమంత్రిగా పనిచేసిన బూర్గుల రామ కృష్ణారావు నుంచి ప్రారంభించి, దేశ రాజకీయాల్లో తన మేధస్సుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జైపాల్ రెడ్డి వరకు అనేక మంది నాయకులు ఈ నేల నుంచి ఎదిగారు. ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి కూడా ఇదే ప్రాంతానికి చెందిన నాయకుడు. అదేవిధంగా నాగం జనార్దన్ రెడ్డి,మల్లు రవి, జితేందర్ రెడ్డి, డీకే అరుణ,మల్లు అనంతరాములు, పులివీరన్న, మల్లికార్జున్,పుట్టపాక మహేందర్ నాథ్, నర్సప్ప, డాక్టర్ పి. శంకరరావు,మోహన్ గౌడ్,డి. కిరణ్ కుమార్. పి.రాములు,చంద్రశేఖర్, ఎర్ర సత్యం, చిన్నారెడ్డి, డీకే సమరసింహారెడ్డి, చిట్టెం నర్సిరెడ్డి, గట్టు భీముడు, నాగం జనార్దన్ రెడ్డి, డీకే .అరుణ, సీతా దయాకర్ రెడ్డి, పుట్టపాక రాధాకృష్ణ, చిత్తరంజన్ దాస్,డాక్టర్ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,జైపాల్ యాదవ్, ఇందిరా, బిక్షపయ్య, బక్క నర్సింలు. వంటి అనేక మంది మహా నాయకులు ఈ నేల నుంచి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో స్వయంగా కేసీఆర్‌ను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా గెలిపించిన చరిత్ర కూడా పాలమూరుదే.ఇంతటి నాయకత్వ సంపదను దేశానికి అందించిన నేల ప్రజలకు తిరిగి ఏమి దక్కింది అనే ప్రశ్న నేడు ప్రతి గ్రామంలో వినిపిస్తోంది. ఇక ఇటు వంటి అనేక మంది నాయకులు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు.ఇంతటి నాయకత్వ సంపదను దేశానికి అందించిన పాలమూరు ప్రజలు నేడు ఒక సాధారణ ప్రశ్న అడుగుతున్నారు. "మా నేల నుంచి నాయకులు ఎదిగారు. కానీ మా నేల ఎందుకు అభివృద్ధి చెందలేదు?" అనే ప్రశ్నకు సమాధానం ఇప్పటికీ స్పష్టంగా కనిపించడం లేదు. ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పార్టీ పాలమూరు అభివృద్ధిపై గొప్ప హామీలు ఇస్తుంది. పాలమూరు ప్రజల కష్టాలను ప్రస్తావిస్తుంది. వారి ఆశయాలను నెరవేర్చుతామని ప్రకటిస్తుంది. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత పాలమూరు మళ్లీ తన పాత సమస్యలతోనే మిగిలిపోతుంది.ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సాగునీటి సమస్య. కృష్ణా నది ఈ ప్రాంతాన్ని తాకుతూ ప్రవహిస్తుంది. నది సమీపంలో ఉన్న ప్రాంతాల్లో ఒకటైన పాలమూరు, చరిత్రలో అత్యంత కరువులను ఎదుర్కొన్న ప్రాంతంగా కూడా గుర్తింపు పొందింది. ఇది ఒక విషాదకరమైన వైరుధ్యం. రైతు కళ్ల ముందుగా నది ప్రవహిస్తున్నా, అతని పొలానికి నీరు అందకపోవడం దశాబ్దాలుగా కొన సాగుతున్న అన్యాయం.తెలంగాణ ఉద్యమం సమయంలో పాలమూరు ప్రజలను అత్యంత ఎక్కువగా ఆకర్షించిన నినాదాల్లో "పాలమూరుకు నీళ్లు" ఒకటి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కృష్ణా జలాల్లో తమ న్యాయమైన వాటా లభిస్తుందని ప్రజలు నమ్మారు. కరువు చరిత్ర ముగుస్తుందని ఆశించారు. వలసల బాధ నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. వ్యవసాయం పునరుజ్జీవనం పొందుతుందని కలలు కన్నారు. ఆ ఆశయాలే తెలంగాణ ఉద్యమానికి పాలమూరు నుంచి భారీ మద్దతు లభించడానికి ప్రధాన కారణమయ్యాయి.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొన్ని ప్రాజెక్టులు ముందుకు కదిలాయి. కొంత మేర సాగునీటి సదుపాయాలు పెరిగాయి. కొన్ని ప్రాంతాల్లో వ్యవసాయ పరిస్థితులు మెరుగుపడ్డాయి. అయితే మొత్తం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాను పరిశీలిస్తే ప్రతి రైతుకు శాశ్వత సాగునీటి భరోసా కలిగిందని చెప్పే పరిస్థితి ఇంకా రాలేదు. ఇదే పాలమూరు ప్రజల అసంతృప్తికి ప్రధాన కారణంగా మారింది.ఈ నేపథ్యంలో పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదు. పాలమూరు భవిష్యత్తును మార్చగల సామర్థ్యం ఉన్న అభివృద్ధి కార్యక్రమంగా ప్రజలు దీనిని చూశారు. లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించి, కరువును శాశ్వతంగా తరిమికొట్టే ప్రాజెక్టుగా దీనిపై ఆశలు పెట్టుకున్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం వేలాది మంది రైతులు తమ భూములను త్యాగం చేశారు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం దాదాపు 26,950 ఎకరాలకు పైగా భూమి సేకరించబడింది. అనేక కుటుంబాలు తమ పంట భూములను ప్రజా ప్రయోజనాల కోసం వదులు కున్నాయి. భూములను కోల్పోయిన రైతులు, కూలీలు ఒక పెద్ద లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని త్యాగం చేశారు. భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించాలనే ఆశతో తమ ఆస్తులను సమర్పించారు.అయితే రాజకీయ మార్పుల నేపథ్యంలో ఈ ప్రాజెక్టు భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొనడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేసింది. ముఖ్యంగా పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం విషయంలో అనేక ప్రశ్నలు లేవనెత్తింది. భూసేకరణ పూర్తికాకుండానే పనులు ప్రారంభించారని ఆరోపణలు చేసింది.అయితే అనంతరం వెలుగులోకి వచ్చిన వివరాలు, గతంలో జరిగిన భూసేకరణ ప్రక్రియలు, రైతులకు చెల్లించిన పరిహారం వంటి అంశాలు ఈ ఆరోపణలపై సందేహాలు కలిగించాయి. ప్రాజెక్టు కోసం భారీ స్థాయిలో భూములు సేకరించబడిన విషయం స్పష్టమైంది. దీంతో రాజకీయ ఆరోపణల కంటే ప్రాజెక్టు పూర్తి కావడమే ముఖ్యమని ప్రజలు భావిస్తున్నారు.వాస్తవానికి పాలమూరు ప్రజలకు ఇప్పుడు రాజకీయ వాదోపవాదాలపై ఆసక్తి లేదు. ప్రాజెక్టును ఎవరు ప్రారంభించారు? ఎవరు రూపకల్పన చేశారు? ఎవరి పేరుకు క్రెడిట్ వస్తుంది? అనే విషయాల కంటే ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుంది? నీరు ఎప్పుడు వస్తుంది? అనే ప్రశ్నలే వారికి ముఖ్యమైనవి.రాజకీయ పార్టీల మధ్య జరిగే పోటీకి బలవుతున్నది సాధారణ ప్రజల భవిష్యత్తు. ఒక ప్రభుత్వం ప్రారంభించిన కార్యక్రమాన్ని మరో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం లేదా విమర్శించడం ప్రజలకు ఉపయోగపడదు. అభివృద్ధి కార్యక్రమాలకు రాజకీయ రంగులు అద్దడం వల్ల నష్టపోయేది చివరికి ప్రజలే. పాలమూరు ప్రజలు ఇప్పుడు అదే విషయాన్ని గుర్తుచేస్తున్నారు.పాలమూరు చరిత్రలో మరో ముఖ్యమైన అంశం వలసలు. ఒకప్పుడు ఈ ప్రాంతం దేశవ్యాప్తంగా వలస కార్మికుల ప్రాంతంగా గుర్తింపు పొందింది. కరువు, నిరుద్యోగం కారణంగా వేలాది కుటుంబాలు జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వచ్చేది. చిన్న పిల్లలు కూడా తల్లిదండ్రులతో పాటు కూలి పనుల కోసం ఊరు విడిచి వెళ్లిన దృశ్యాలు పాలమూరు సామాజిక చరిత్రలో చెరగని ముద్ర వేశాయి.తెలంగాణ ఏర్పడిన తర్వాత పరిస్థితుల్లో కొంత మార్పు వచ్చినప్పటికీ వలసల సమస్య పూర్తిగా అంతరించిపోయిందని చెప్పలేం. నేడు యువత ఉపాధి, ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు, పుణే, చెన్నై, ముంబై వంటి నగరాలకు వెళ్లాల్సి వస్తోంది. ఇది కేవలం ఉద్యోగ సమస్య మాత్రమే కాదు. ప్రాంతీయ అభివృద్ధి అసమానతలకు సూచిక కూడా.ఏ ప్రాంతమైనా నిజమైన అభివృద్ధి సాధించాలంటే స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించాలి. పరిశ్రమలు ఏర్పాటు చేయాలి. వ్యవసాయ ఆధారిత ప్రాసెసింగ్ యూనిట్లు రావాలి. నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పడాలి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలి. కానీ పాలమూరులో ఈ రంగాల్లో ఆశించిన స్థాయి పురోగతి కనిపించడం లేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగింది. ఐటీ రంగంలో భారీ పెట్టుబడులు వచ్చాయి. అంతర్జాతీయ గుర్తింపు పెరిగింది. ఇది రాష్ట్రానికి గర్వకారణమే. అయితే రాష్ట్ర అభివృద్ధి ఫలాలు అన్ని ప్రాంతాలకు సమానంగా చేరాయా అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. పాలమూరు ప్రజలు కూడా అదే ప్రశ్న అడుగుతున్నారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చింది. గత ప్రభుత్వాల వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రత్యామ్నాయ పాలన అందిస్తామని చెప్పింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీల అమలుపై ప్రజలు సహజంగానే దృష్టి సారిస్తున్నారు. ప్రజలకు రాజకీయ వివరణలు అవసరం లేదు. ఫలితాలు కావాలి. రైతు పొలానికి నీరు చేరిందా లేదా అనేదే అతనికి ముఖ్యం. యువకుడికి ఉద్యోగం వచ్చిందా లేదా అనేదే ముఖ్యం.పాలమూరు అభివృద్ధి విషయంలో ఇప్పటికీ స్పష్టమైన మార్పు కనిపించకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. గత ప్రభుత్వాలపై విమర్శలు చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కూడా ఇప్పుడు ప్రజల ఆశలకు పూర్తిస్థాయిలో సమాధానం ఇవ్వలేకపోతోందనే అభిప్రాయం బలపడుతోంది.వ్యవసాయం ఇప్పటికీ పాలమూరు ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక. వ్యవసాయం బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. నీరు ఉంటేనే పంట ఉంటుంది. పంట ఉంటేనే రైతు ఆదాయం పెరుగుతుంది. రైతు ఆదాయం పెరిగితేనే గ్రామీణ మార్కెట్లు చైతన్యం పొందుతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అందుకే సాగునీరు కేవలం వ్యవసాయ అంశం మాత్రమే కాదు. ఇది మొత్తం ప్రాంత అభివృద్ధికి మూలాధారం.పాలమూరు ప్రజలు నేడు కొత్త హామీలు కోరడం లేదు. కొత్త నినాదాలు కూడా కోరడం లేదు. ఇప్పటికే ఇచ్చిన హామీల అమలును మాత్రమే కోరుతున్నారు. ప్రాజెక్టులు పూర్తికావాలి. ప్రతి ఎకరాకు నీరు అందాలి. రైతుకు గిట్టుబాటు ధర లభించాలి. నిల్వ సదుపాయాలు పెరగాలి. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రావాలి. యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు కలగాలి. ఇవే ప్రజల ప్రధాన డిమాండ్లు.ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రభుత్వాలను ప్రశ్నించడం వారి హక్కు. పాలమూరు ప్రజలు కూడా అదే చేస్తున్నారు. "మా ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయి?", "మా రైతులకు పూర్తి భరోసా ఎప్పుడు వస్తుంది?", "మా యువత వలసలు వెళ్లాల్సిన అవసరం ఎప్పుడు తీరుతుంది?" అని ప్రశ్నిస్తున్నారు.ఈ ప్రశ్నలకు రాజకీయ ఆరోపణలు సమాధానం కావు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు సమాధానం కావు. ప్రజలు కోరుకునే సమాధానం వారి జీవితాల్లో కనిపించాలి. వారి పొలాల్లో కనిపించాలి. వారి గ్రామాల్లో కనిపించాలి. వారి కుటుంబాల భవిష్యత్తులో కనిపించాలి.పాలమూరు చరిత్ర ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోంది. ఈ నేల ప్రజలు ఎప్పుడూ అసాధ్యమైన కోరికలు కోరలేదు. తమ హక్కులు మాత్రమే కోరుకున్నారు. తమ వాటా నీళ్లు కోరుకున్నారు. తమ పిల్లలకు అవకాశాలు కోరుకున్నారు. తమ కష్టానికి గౌరవం కోరుకున్నారు. అంతే తెలంగాణ ఉద్యమం వెనుక ఉన్న ప్రధాన ఆశయాల్లో ప్రాంతీయ అసమానతల నిర్మూలన ఒకటి. ఆ ఆశయం పూర్తిగా సాకారం కావాలంటే పాలమూరు వంటి ప్రాంతాలు అభివృద్ధి చెందాలి. ఎందుకంటే తెలంగాణ ఉద్యమానికి అత్యంత బలమైన మద్దతు ఇచ్చిన ప్రాంతాల్లో పాలమూరు ఒకటి. ఆ ఉద్యమంపై అత్యధిక ఆశలు పెట్టుకున్న ప్రాంతాల్లో కూడా ఇదే ముందుంది.అందుకే నేడు పాలమూరు నుంచి వినిపిస్తున్న స్వరం ఎంతో స్పష్టంగా ఉంది. మాకు ఆరోపణలు కాదు, నీళ్లు కావాలి. మాకు రాజకీయ వాదోపవాదాలు కాదు, అభివృద్ధి కావాలి. మాకు కొత్త హామీలు కాదు, పాత హామీల అమలు కావాలి. మాకు ఉపన్యాసాలు కాదు, ఉపాధి కావాలి.చరిత్ర నాయకులను వారి మాటలతో కాదు, వారి పనులతో గుర్తుంచుకుంటుంది. ప్రభుత్వాలను వారి ప్రకటనలతో కాదు, ప్రజల జీవితాల్లో తీసుకువచ్చిన మార్పులతో అంచనా వేస్తుంది. పాలమూరు ప్రజలు కూడా అదే ప్రమాణంతో చూస్తున్నారు. దేశానికి ముఖ్యమంత్రులను, కేంద్ర మంత్రులను, పార్లమెంటేరియన్లను, ఉద్యమ నాయకులను అందించిన ఈ నేలకు ఇంకా పూర్తి స్థాయి సాగునీటి భద్రత ఎందుకు దక్కలేదనే ప్రశ్నకు సమాధానం కోసం ఎదురుచూస్తున్నారు.ఆ ప్రశ్నకు సమాధానం దొరికే వరకు పాలమూరు ఎదురుచూపులు కొనసాగుతూనే ఉంటాయి. ఆ రోజు వచ్చినప్పుడే తెలంగాణ ఉద్యమ ఆశయాలు ఈ నేలపై సంపూర్ణంగా సాకారమయ్యాయని చెప్పగలం. పాలమూరుకు న్యాయం జరిగిన రోజే తెలంగాణ అభివృద్ధి కథ నిజమైన అర్థంలో పూర్తవుతుంది.



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు

# కరెంట్ కష్టాల ముప్పు..!

- థర్మల్ ప్లాంట్లలో అడుగంటిన బొగ్గు నిల్వలు..
- తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన 'సీఈఏ' నివేదిక
- తెలుగు రాష్ట్రాల్లో కనీస నిల్వల కొరత
- యాదాద్రి ప్లాంట్‌లో పడిపోయిన విద్యుదుత్పత్తి
- బొగ్గు లారీలు రాక యాదాద్రి విలవిల
- సింగరేణి నిరాకరణపై జెన్‌కో వర్గాల అసంతృప్తి
- వెబ్‌సైట్‌లో వివరాల పోస్టింగ్ నిలిపివేత
- ఐదేళ్ల కనిష్టానికి పడిపోయిన సింగరేణి ఉత్పత్తి
- సింగరేణికి సీఈఏ గట్టి ఆదేశాలు
- కొత్త గనులు రాక కుదేలవుతున్న సంస్థ

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా రాబోయే రోజుల్లో తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది. ఒకవైపు ఎల్‌నినో ప్రభావం వల్ల ఎండలు, ఉక్కపోత పెరిగి విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరుతుంటే.. మరోవైపు దానికి తగినట్లుగా థర్మల్ ప్లాంట్లకు బొగ్గు సరఫరా కావడం లేదు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గుజరాత్ వంటి పలు కీలక రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు కనీస స్థాయికన్నా దారుణంగా పడిపోయాయని కేంద్ర విద్యుత్ మండలి (సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ) తన తాజా నివేదికలో బాంబు పేల్చింది. నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి జరగాలంటే బొగ్గు సరఫరాను తక్షణమే పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

### తెలుగు రాష్ట్రాల్లో కనీస నిల్వల కొరత

కేంద్ర విద్యుత్ మండలి నివేదిక ప్రకారం, రెండు తెలుగు రాష్ట్రాల్లోని విద్యుత్ ప్లాంట్లలో బొగ్గు కొరత ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. జూన్ 13 నాటికి ఉన్న లెక్కల ప్రకారం.. తెలంగాణ విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో) ప్లాంట్లలో నిలకడగా ఉండాల్సిన కనీస నిల్వ 25.54 లక్షల టన్నులు (ఎల్‌టీ). కానీ ప్రస్తుతం అక్కడ కేవలం 24 శాతం, అంటే 6.09 లక్షల టన్నుల బొగ్గు మాత్రమే అందుబాటులో ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ (ఏపీ జెన్‌కో) ప్లాంట్ల పరిస్థితి కూడా దయనీయంగా మారింది. అక్కడ ఉండాల్సిన 18.20 లక్షల టన్నుల కనీస నిల్వకు గాను.. కేవలం 20 శాతం, అంటే 3.64 లక్షల టన్నుల నిల్వలు మాత్రమే ఉన్నాయి.

### యాదాద్రి ప్లాంట్‌లో పడిపోయిన విద్యుదుత్పత్తి

తెలంగాణలోని ప్రతిష్టాత్మక యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో 3,200 మెగావాట్ల భారీ సామర్థ్యమున్న 4 యూనిట్లలో ఇప్పటికే వాణిజ్య ప్రాతిపదికన విద్యుదుత్పత్తి ప్రారంభమైంది. అయితే బొగ్గు కొరత కారణంగా ఈ ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పనిచేయలేకపోతోంది. ప్రస్తుత జూన్ నెలలో ఈ ప్లాంట్ కేవలం 21 శాతమే విద్యుదుత్పత్తిని సాధించిందని సీఈఏ నివేదిక ఎత్తిచూపింది. ప్లాంట్ నడవడానికి అవసరమైన బొగ్గు రాకపోవడమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది.

### బొగ్గు లారీలు రాక యాదాద్రి విలవిల

యాదాద్రి థర్మల్ ప్లాంట్ పూర్తి స్థాయిలో రన్ అవ్వాలంటే రోజుకు కనీసం 43,700 టన్నుల బొగ్గు సరఫరా కావాల్సి ఉంది. కానీ ఈ నెల 13వ తేదీన కేవలం 13,500 టన్నుల బొగ్గు మాత్రమే ప్లాంట్‌కు చేరుకుంది. అంటే అవసరమైన దానికంటే మూడో వంతు మాత్రమే బొగ్గు అందుతోంది. దేశవ్యాప్తంగా నిబంధనల ప్రకారం ఎల్లప్పుడూ కనీస నిల్వగా 11.32 లక్షల టన్నుల బొగ్గు సిద్ధంగా ఉండాలి. కానీ ప్రస్తుత నిల్వలు 18 శాతానికి పడిపోయాయి. దేశంలో మరే ఇతర ప్లాంట్‌లోనూ ఇంత తక్కువ బొగ్గు నిల్వలు లేవని సీఈఏ ఆందోళన వ్యక్తం చేసింది.

### సింగరేణి నిరాకరణపై జెన్‌కో వర్గాల అసంతృప్తి*

యాదాద్రి థర్మల్ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి సజావుగా సాగాలంటే దానికి సరిపోయే 'జీ 9' గ్రేడ్ బొగ్గు అత్యంత అవసరమని జెన్‌కో నిపుణులు చెబుతున్నారు. ఈ ప్రత్యేక గ్రేడ్ బొగ్గును పంపాల్సిందిగా సింగరేణి కాలరీస్ సంస్థను తాము పలుమార్లు లిఖితపూర్వకంగా కోరినట్లు జెన్‌కో ఉన్నతాధికారులు తెలిపారు. అయినప్పటికీ సింగరేణి నుంచి ఆశించిన స్థాయిలో సరఫరా రావడం లేదని, దీనివల్ల ఉత్పత్తి ప్రక్రియ కుంటుపడుతోందని జెన్‌కో వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.

### వెబ్‌సైట్‌లో వివరాల పోస్టింగ్ నిలిపివేత

దేశంలోని అన్ని ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ బొగ్గు ఉత్పత్తి సంస్థలు తమ నెలవారీ ఉత్పత్తి, రవాణా, విక్రయాలు మరియు నిల్వల (స్టాక్) వివరాలను ఎప్పటికప్పుడు పారదర్శకంగా వెబ్‌సైట్లలో ఉంచడం ఒక ఆనవాయితీగా వస్తోంది. కానీ తెలంగాణకు చెందిన సింగరేణి సంస్థ మాత్రం ఈ ఏడాది ఫిబ్రవరి నెల నుంచి తన అధికారిక వెబ్‌సైట్ లో బొగ్గు నిల్వల వివరాలను పోస్ట్ చేయడం అకస్మాత్తుగా నిలిపివేసింది. ఈ చర్య ఇప్పుడు అనేక అనుమానాలకు తావిస్తోంది.

### ఐదేళ్ల కనిష్టానికి పడిపోయిన సింగరేణి ఉత్పత్తి

గడిచిన ఐదేళ్ల రికార్డులను పరిశీలిస్తే సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి మునుపెన్నడూ లేని విధంగా దారుణంగా పడిపోయింది. గత ఏడాది సంస్థ మొత్తం ఉత్పత్తి కేవలం 58 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైంది. వాస్తవానికి నివేదికల్లో చూపిస్తున్న నిల్వలకు, క్షేత్రస్థాయిలో ఉన్న నిల్వలకు పొంతన లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నిల్వల తేడాల వ్యవహారం బయటపడకుండా ఉండేందుకే, వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టవద్దని ఒక ఉన్నతాధికారి ఆదేశించినట్లు సమాచారం.

రెండు తెలుగు రాష్ట్రాల థర్మల్ పవర్ ప్లాంట్లలో కనీస నిల్వలు కూడా లేకపోవడంపై కేంద్ర విద్యుత్ మండలి సీరియస్ అయింది. విద్యుత్ కొరత ఏర్పడితే ప్రజలు, పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించింది. అందువల్ల సింగరేణి సంస్థ తక్షణమే స్పందించి, తన బొగ్గు ఉత్పత్తిని పెంచాలని స్పష్టం చేసింది. ప్లాంట్లకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా జరిగేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యానికి సీఈఏ కఠిన ఆదేశాలు జారీ చేసింది.సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, అమ్మకాలు క్రమంగా తగ్గుముఖం పట్టడం వెనుక పలు సాంకేతిక, పరిపాలనా లోపాలు ఉన్నట్లు తెలుస్తోంది. సంస్థకు కొత్త మైన్స్ (బొగ్గు గనులు) కేటాయింపులు రాకపోవడం, పాత గనుల్లో ఆశించిన స్థాయిలో పురోగతి లేకపోవడంతో సంస్థ ఆర్థికంగా వెనుకబడుతోంది. దీనికి తోడు సింగరేణి బొగ్గు ధరలు మార్కెట్ రేటు కంటే చాలా ఎక్కువగా ఉండటంతో.. ఇప్పటివరకు రెగ్యులర్‌గా కొనుగోలు చేసే దాదాపు 20 ప్రైవేట్ పరిశ్రమలు సింగరేణి నుంచి బొగ్గు కొనడం పూర్తిగా మానేశాయి. ఈ పరిణామాలు సంస్థను మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయి.





# గ్రీవెన్స్ డేలో 24 ఫిర్యాదుల స్వీకరణ


## బాధితులకు సత్వర న్యాయం చేయడమే లక్ష్యం: ఎస్పీ మహేష్ బి. గితే

**రాజన్న సిరిసిల్ల, వెలుతురు జూన్ 15:**

ప్రజల సమస్యలను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే 24 ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల వినతులను పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్టపరంగా సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యమని తెలిపారు. ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా త్వరిత పరిష్కారం సాధ్యమవుతుందని ఎస్పీ తెలిపారు.

# వర్షాకాల సన్నద్ధతపై సైబరాబాద్ సీపీ సమీక్ష

**సైబరాబాద్ వెలుతురు జూన్ 15:**





వర్షాకాలంలో నీటి నిల్వలు, ట్రాఫిక్ సమస్యలు, చెట్లు కూలిపోవడం వంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ సోమవారం జూమ్ సమావేశం నిర్వహించారు. కమిషనరేట్ పరిధిలోని ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్‌ల వారీగా వాటర్ లాగింగ్ పాయింట్ల పరిస్థితిని సమీక్షించారు.వర్షాల కారణంగా నీటి నిల్వలు ఏర్పడే ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీ సూచించారు. వాతావరణ శాఖ వర్ష సూచనలను ముందుగానే పరిగణనలోకి తీసుకుని అవసరమైన ప్రాంతాల్లో సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు.వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకోవాలని, భారీ వర్షాలు కురిసే రోజుల్లో లా అండ్ ఆర్డర్ ఎస్‌హెచ్‌వోలు అదనపు సిబ్బందిని మోహరించి పరిస్థితిని పర్యవేక్షించాలని సూచించారు. సీఎంసీ అధికారులతో కలిసి నీటి ప్రవాహ దిశను గుర్తించి, నీరు వేగంగా వెళ్లేలా అవసరమైన చోట్ల చర్యలు చేపట్టి నీటి నిల్వలు తగ్గించాలని తెలిపారు.రోడ్లపై వాహనాలు నిలిచిపోవడం, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే కొనసాగుతున్న రోడ్డు పనులు, పూర్తయిన పనుల స్థితిగతులపై కూడా సమీక్ష నిర్వహించారు. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద విధుల నిర్వహణ కోసం అధికారులకు స్పష్టమైన బాధ్యతలు కేటాయించాలని సూచించారు.ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలు సీఎంసీ, ఎన్‌డీఆర్ఎఫ్ మరియు ఇతర సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీపీ తెలిపారు.ఈ సమావేశంలో శేరిలింగంపల్లి ట్రాఫిక్ అదనపు డీసీపీ హనుమంతరావు, ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిన మందలపు సాయిబాబు చౌదరి

- **కేపీహెచ్‌బీలో ఘనంగా 51వ జన్మదిన వేడుకలు**

**కూకట్ పల్లి, జూన్ 15 వెలుతురు:**



కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, ప్రముఖ సామాజిక సేవకులు మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు, గజమాలలు అందజేసి సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలకు అంకితభావంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. కరోనా మహమ్మారి సమయంలో నిత్యావసర వస్తువుల పంపిణీ, వరదలు, ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం అందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన చేసిన సేవలు విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ మందలపు సాయిబాబు చౌదరిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, "మందలపు సాయిబాబు చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు సాయిబాబు చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

# శ్రీశ్రీ ఆశయాలే సమ సమాజ నిర్మాణానికి మార్గదర్శకం: సీపీఎం

**కూకట్ పల్లి, జూన్ 15:**




మహాకవి, విప్లవ రచయిత, మహాప్రస్థానం సృష్టికర్త శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ) ఆశయాలను నేటితరం యువత, ప్రజలు ముందుకు తీసుకెళ్లాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. మహాకవి శ్రీశ్రీ 43వ వర్ధంతి సందర్భంగా సోమవారం సీపీఎం కూకట్ పల్లి, బాలనగర్ మండల కమిటీల ఆధ్వర్యంలో శ్రీశ్రీ నగర్‌లోని సీఐటీయూ కార్యాలయంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ సత్తయ్య శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఐ. రాజశేఖర్, జిల్లా నాయకులు, కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్, ఐద్వా కార్యదర్శి ఏ. విజయ తదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీరంగం శ్రీనివాసరావు గొప్ప విప్లవ రచయిత అని, దోపిడీ లేని సమ సమాజ స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. సంప్రదాయ సాహిత్యానికి భిన్నంగా ప్రజల సమస్యలు, కార్మికులు, కర్షకుల జీవితాలను ప్రతిబింబించే విప్లవాత్మక రచనల ద్వారా సమాజ చైతన్యానికి శ్రీశ్రీ విశేష కృషి చేశారని కొనియాడారు. 1910 ఏప్రిల్ 30న జన్మించిన శ్రీశ్రీ విశాఖపట్నం, మద్రాసులో విద్యాభ్యాసం పూర్తి చేశారని, అనంతరం అభ్యుదయ రచయితల ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. "పదండి ముందుకు", "జగన్నాథ రథచక్రాలు", "దాహానికి పనికిరాని దేహానికి పనికొచ్చే సముద్రం" వంటి విప్లవాత్మక కవితలు, సినీ గేయాల ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని అన్నారు. సమాజ మార్పు కోసం కమ్యూనిస్టు విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో శ్రీశ్రీ రచనలు ఎంతో ప్రభావం చూపాయని పేర్కొన్న నాయకులు, 1983 జూన్ 15న ఆయన మరణించినప్పటికీ ఆయన ఆలోచనలు, ఆశయాలు నేటికీ సజీవంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు లింగారెడ్డి, ధర్మారావు, సుధాకర్, అజయ్, జగన్, ఖాజాబీ, రజియా బేగం, ఆవాజ్ నాయకులు ఫయాజ్ అహ్మద్, బోరెల్లి రాములు, వెంకటరామిరెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు ఆరుట్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రారంభిస్తారు



ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి కలెక్టర్ సి నారాయణరెడ్డి పోలీసు అధికారులతో ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

- **సభ ఏర్పాట్లను పరిశీలించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి**
- **ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి**
- **ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**మంచాల వెలుతురు జూన్ 15:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నిర్మించిన తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రారంభించడానికి ఈనెల 17వ తేదీ బుధవారం రోజు ఆరుట్ల గ్రామానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి గారు విచ్చేస్తున్న సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి పోలీస్ అధికారులు వి విధ శాఖ అధికారులు ఆరుట్ల గ్రామానికి చేరుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రసంగించే స భ స్థలాన్ని పబ్లిక్ పాఠశాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని పాఠశాల పరిసరాలను పరిశీలించారు సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నెల 17వ తేదీ బుధవారం రోజు అరుట్ల గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా విద్యార్థులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలి అని పోలీస్ అధికారులకు వివిధ శాఖల అధికారులకు సూచనలు ఇచ్చారుఈ కార్యక్రమంలోఇబ్రహీంపట్నంఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి మంచాల మండలంతహసిల్దార్ వెంకటప్రసాద్ రావు ఎంపీడీవో వసంతలక్ష్మి తె లం గాణ పబ్లిక్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధగోని గిరిధర్ గౌడ్ తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రి న్సిపాల్ రాములు మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి ఆరుట్ల గ్రామ సర్పంచ్ మానిపాటి శోభాకుమార్ ఆరుట్ల గ్రామమాజీ సర్పంచ్ లు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి సుంకరి పండరినాథ్ గౌడ్ అనంగళ్ళ యాదయ్య మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ ఏఎస్ డీఎంసి కమిటీ సభ్యులు నూకం రాజు ముదిరాజ్ చిందం శ్రీశైలం లాలగారి జంగయ్య నూకం మ ల్లేష్ ముదిరాజ్ మాడపాకుల పార్వతి ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు.ఆరుట్ల గ్రామపం చాయతీ పాలకమండలి సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఐబీఎస్ హైదరాబాద్ మెగా రక్తదాన శిబిరం

- **విద్యార్థులు, అధ్యాపకుల విశేష స్పందన**
- **నిలోఫర్ ఆసుపత్రి, ఐడీఎఫ్ సహకారంతో నిర్వహణ**
- **సమాజ సేవలో ముందంజలో ఐబీఎస్ హైదరాబాద్**

**శంకర్ పల్లి వెలుతురు, జూన్ 15 :**





సామాజిక బాధ్యతతో కూడిన నాయకత్వాన్ని పెంపొందించడంలో ముందుంటున్న ఐబీఎస్ హైదరాబాద్, ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఐసీఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మహిళలు, చిన్నారుల వైద్య సేవలకు ప్రసిద్ధి చెందిన సహకారంతో నిర్వహించారు.ఐబీఎస్ విద్యార్థుల నాయకత్వం, జాతి నిర్మాణ కార్యక్రమాలకు అంకితమైన క్లబ్ సంకల్ప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది నుంచి విశేష స్పందన లభించింది. సమాజ సేవలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో పెద్ద సంఖ్యలో రక్తదాతలు ముందుకు రావడంతో రక్తదాన కేంద్రం వద్ద సందడి నెలకొంది.విద్యార్థి కార్యకలాపాల సమన్వయకర్త ప్రొఫెసర్ మాధవి గరికపర్తి మార్గదర్శకత్వంలో విద్యార్థి నాయకులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నిర్వహణా నైపుణ్యాలు, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని చాటుకున్నారు.నిలోఫర్ ఆసుపత్రికి చెందిన వైద్య బృందాలు రక్తదాన ప్రక్రియను సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించగా, ఐడీఎఫ్ ప్రతినిధులు కార్యక్రమ విజయంపై హర్షం వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారుల ప్రాణాలను కాపాడేందుకు అవసరమైన రక్త నిల్వల పెంపులో ఈ శిబిరం కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఐబీఎస్ హైదరాబాద్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్య అనేది కేవలం తరగతి గదులకు మాత్రమే పరిమితం కాదని, సమాజ అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుకు రావడం ద్వారా నిజమైన నాయకత్వం ఆవిష్కృతమవుతుందని తెలిపారు. మానవతా విలువలు, సామాజిక బాధ్యతతో కూడిన నాయకులను తీర్చిదిద్దడంలో ఐబీఎస్ హైదరాబాద్ తన కట్టుబాటును మరోసారి చాటుకుందని పేర్కొన్నారు.

# పెండింగ్ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**కూకట్ పల్లి జూన్ 15 వెలుతురు:**



శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ మెయిన్ రోడ్డులో అసంపూర్తిగా మిగిలిపోయిన సర్వీస్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అధికారులను ఆదేశించారు. వివేకానంద నగర్ మెయిన్ రోడ్డును పరిశీలించిన సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ, మిగిలిపోయిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రోడ్డు మధ్యలో ఉన్న మూడు విద్యుత్ స్తంభాలు పనులకు అడ్డంకిగా ఉన్నాయని గుర్తించిన ఆయన, వాటిని తక్షణమే తొలగించి సీసీ రోడ్డు నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు రోడ్డు పనులు పూర్తయితే రాకపోకల సమస్యలు తొలగిపోవడంతో పాటు కాలనీ వాసులకు మరింత సౌకర్యం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎన్. శ్రీనివాసరావు, కాలనీ అధ్యక్షుడు రామకృష్ణ, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి, కమిటీ సభ్యులు జి. నర్సింగ్‌రావు, శ్రీధర్, జి. ప్రసాద్, కృష్ణరాజు, నాయకులు సంజీవరెడ్డి, ఎం.డి. ఇబ్రహీం, మల్లయ్య, శివసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- **సీఎం సహాయనిది నిరుపేద ప్రజలకు వరంలాంటిది**

**మంచాల వెలుతురు జూన్ 15:**



మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రవేట్ హాస్పిటలో వైద్యంచేయించుకున్న నిరుపేదలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిగారి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ అరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు నూకం బాలరాజ్ ముదిరాజ్ ప్రధాన కా ర్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో ఆరుట్ల గ్రామానికి చెందిన లబ్ధిదారులు మారగోని కృష్ణగౌడ్ పుణ్య మూర్తి మారమ్మ చిందం శ్రీశైలం బుగ్గతండకు చెందిన రామావత్ శైలజకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైద్యం చేయించు కోలేని నిరుపేద కుటుంబాలకు ఎల్ల ప్పుడూ అండగా ఉంటుంది అని అన్నారు వైద్యం చేయించుకోలేని ని పేదల కోసమే రాజీవ్ ఆరోగ్యశ్రీ సీఎం సహాయనిది లాంటి పథకాలు ప్రభుత్వం ప్రవేశపెట్టింది అని అన్నారు ప్రతి పేద కుటుంబాలు ఆరోగ్యశ్రీ సీఎం సహాయనిధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో మంచాల మండలం మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సలాం కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకుడు రావుల భాష యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగల పరమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ ము దిరాజ్ కంబాలపల్లి బుగ్గరాములు మారలక్ష్మణ్ నాయకులు మనిపాటి వెంకటేష్ నూకంమల్లేష్ ముదిరాజ్ పల్లె రాములుగౌడ్ పూజారి ప్రభాకర్ ముదిరాజ్ రావుల మహేష్ తదితరులు పా ల్గొన్నారు.

# విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను డబ్బుల కోసం ఇబ్బంది పెట్టొదు

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**



విద్యా సంస్థలు ప్రారంభం అవుతున్న సందర్భంగా ముఖ్యంగా కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను పుస్తకాల పేరుతో యూనిఫామ్ పేరుతో వేధించవద్దని ఒక సామాన్యుడు పాఠశాలలో చేరాలంటే భయపడే పరిస్థితి మన తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్నదని ఇది అందరి సమిష్టి బాధ్యత అని దీనిపై ముఖ్యమంత్రి మంత్రులు కూడా మాట్లాడాలని విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని లింగం గౌడ్ అన్నారు. ఫీజులో వసుల విషయంలో కులం గా ఉండాలని లింగం గౌడ్ కాలేజీ యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్

- **పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరుతూ బడిబోనం ఎత్తుకొని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించిన పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్**
- **పెద్ద కందుకూరు లో వినూత్నంగా బడిబోనం కార్యక్రమం నిర్వహించిన మాజీ సర్పంచ్ బీమగాని రాములు, మాధవి గౌడ్, స్థానికుల ప్రశంసలు**

**యాదగిరిగుట్ట,జూన్15 ( వెలుతురు న్యూస్ )**

యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో మాజీ సర్పంచ్ భీమగాని రాములు, మాధవి గౌడ్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తన కూతురు తేజస్విని పేరు మీద భీమ గాని తేజస్విని ఫౌండేషన్ ఆధ్వర్యంలో బడి బోనం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మంచి స్పందన రావడంతో పాటు ఈ కార్యక్రమం అంతటా విశేషంగా ఆకర్షిస్తోంది . మాజీ సర్పంచ్ భీమగాని రాములు మాధవి గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో వినూత్నంగా బడిబోనం కార్యక్రమం నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు . ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరుతూ బడిబాట లాంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి . కాగా ఇదే అంశంపై పెద్దకందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు మాధవి గౌడ్ వినూత్నంగా బడి బోనం అనే సరికొత్త కార్యక్రమాన్ని చేపట్టారు . సోమవారం గ్రామంలో బడిబాట అనే పేరుతో బోనం కుండను తయారు చేసి ఈ బోనం కుండను మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్ స్వయంగా నెత్తిమీద ధరించి గ్రామంలో వీధి వీధిన ఇల్లిల్లు తిరుగుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. ఆయా కాలనీలలో , ఇంటి వద్ద ఉన్న తల్లిదండ్రులను పిల్లలను పలకరిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పిస్తామని వారి నుండి మాట తీసుకున్నారు. వినూత్నంగా బడిబోనం అనే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మాజీ సర్పంచ్ భీమ గాని రాములు గౌడ్ చేపట్టిన ఈ కార్యక్రమానికి విశేషమైన స్పందన లభిస్తుంది. వినూత్నమైన ఈ కార్యక్రమానికి జిల్లాలో పెద్ద ఎత్తున స్పందన రావడంతో పాటు స్థానికులు ప్రముఖులు ఆయనను ప్రశంసించారు. ఈ సందర్భంగా బడి బోనం కార్యక్రమాన్ని చేపట్టిన మాజీ సర్పంచ్ భీమగాని రాములు గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని , ఉచితంగా దుస్తులు భోజనం అందిస్తు




న్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత అనుభవం కలిగిన విశేషమైన నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు. మంచి అనుభవం ఉన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన చేస్తారని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని ఆయన తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థిని విద్యార్థులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ప్రకటించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ ఖర్చు తగ్గించుకోవాలని కోరుతున్నారని, ఇందుకోసం ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు తమ కాన్వాయ్ లో వాహనాలు తగ్గించుకుంటున్నారని అన్నారు. ఇది మంచిదేనని దీంతోపాటుగా పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే కూడా లక్షలాది రూపాయలు తల్లిదండ్రులకు మిగులుతాయి అని అన్నారు. దీని వల్ల కూడా ఎంతో ఆదా జరుగుతుందని ఆయన అన్నారు. తాను గతంలో పెద్ద కందుకూరులో ఎన్నారైలు దాతల సహకారంతో పాటు తన సొంత ఖర్చులతో పక్కా ప్రభుత్వ పాఠశాల భవనాన్ని పెద్ద ఎత్తున నిర్మించానని తెలిపారు. పదవ తరగతిలో మండలంలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి 21 వేల రూపాయల నగదు బహుమతిని అందించామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మండలంలో పదవ తరగతిలో మూడు ర్యాంకు సాధించిన పెద్ద కందుకూరు విద్యార్థి శశాంక్ ను శాలువాలతో సన్మానించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. వినూత్నంగా నిర్వహించిన ఈ బడి బోనం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బడి బోనం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న మాజీ సర్పంచ్ భీమ గాని రాములు మాధవి గౌడ్ లను గ్రామస్తులు , పలువురు పెద్ద ఎత్తున అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శారద , ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణ, వార్డు మెంబర్లు కాల్లె స్రవంతి రాజు , జాగిల్లాపురం వనజ వెంకటేష్ , నాయకులు కాళ్ళే స్వామి , గుర్రం రామచందర్ , లక్ష్మీనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల పట్టుదలతోమూడు రోజుల్లో మార్కెట్లు పూర్తి చేస్తాం

- **95 శాతం పూర్తయిన వడ్ల కొనుగోలు**
- **నంద్యాల బిక్షం రెడ్డి**
- **సింగిల్ విండో చైర్మన్ రామన్నపేట**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 15:**



మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలల్లో దాదాపు 95 శాతం పూర్తి అయినట్లు స్థానిక ఎమ్మెల్యే వీరేశం కృషి పట్టుదల వలన నిరంతరం రైతుల కోసం ఆలోచిస్తూ ఆరుకాలం పండించిన రైతుకు నష్టం కలగకూడదని ఈ కొనుగోలు విషయంలో ఎలాంటి రాజకీయ తారతమ్యాలు చూపు వద్దు అని తెలిపినారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా నకిరేకల్ నియోజకవర్గంలో అత్యధిక కొనుగోలు చేయించిన ఘనత వేముల వీరేశం కు దక్కుతుంది. అకాల వర్షం వలన తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా రైతులకు నష్టం కలగకుండా దగ్గరుండి మిల్లులో దించిన ఘనత వేములకు దక్కుతుంది. అని. కొనుగోలు జరిగిన దాన్యనికి మూడు రోజుల్లో బిల్లులు చెల్లించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుంది. అని మండలంలో 31 సెంటర్లలో 11 సెంటర్లు పూర్తి అయినాయి. మిగిలిన సెంటర్లలో ఐదు శాతం మాత్రమే వడ్లు ఉన్నాయి. రెండు రోజుల్లో పూర్తి చేస్తామని ప్రతిపక్ష నాయకులు రాజకీయ పబ్బం కోసం అధికార పార్టీపై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదు. అని రామన్నపేట సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపినారు.

# వ్యవసాయ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**నార్కట్ పల్లి వెలుతురు జూన్ 15:**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు పెద్దులు మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన మహబూబ్‌నగర్ జిల్లాలో వ్యవసాయ కూలీలతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.తెలంగాణలో వ్యవసాయ కూలీలు తమ రెండు చేతుల శ్రమనే ఆస్తిగా నమ్ముకుని, చెమట చుక్కలనే పెట్టుబడిగా పెట్టి సమాజానికి అన్నం అందిస్తున్నారని అన్నారు. అయితే దేశంలో సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతూ, పేదల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.వ్యవసాయ కార్మికులకు అండగా ఉన్న గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని కోరారు.ఈ నెల 20న మహబూబ్‌నగర్‌లో రాష్ట్రవ్యాప్తంగా భారీ బహిరంగ సభ, 21 మరియు 22 తేదీల్లో ప్రతినిధుల సభలు జరుగనున్నాయని తెలిపారు. ఈ బహిరంగ సభకు త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి. వెంకట్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నారని చెప్పారు.అందువల్ల వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు, తెలంగాణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి



దండు నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు జాల యాదమ్మ, గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, కేవీపీఎస్ జిల్లా నాయకులు దండు రవి, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షుడు ఆమనగంటి ఐలయ్య, మాజీ వార్డు సభ్యుడు అర్దం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహం అడ్మిషన్లు ప్రారంభం

**నార్కట్ పల్లి వెలుతురు జూన్ 15:**

నార్కట్‌పల్లి ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహంలో 2026–27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు వసతి గృహ సంక్షేమ అధికారి పోతేపాక నీరజ తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివే అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**అడ్మిషన్ కోసం విద్యార్థులు క్రింది పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది.**

ఆధార్ కార్డు
కుల ధృవీకరణ పత్రం
ఆదాయ ధృవీకరణ పత్రం
రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు

ప్రభుత్వ వసతి గృహంలో ఉచిత వసతి, భోజన సౌకర్యాలతో పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించబడతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వెంటనే సంప్రదించి అడ్మిషన్లు పొందాలని సూచించారు.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9666576653

# లక్షల ఫీజులతో పేద, బీసీ విద్యార్థులను చదువుకు దూరం చేస్తారా?

- **ప్రైవేట్ స్కూళ్ల దందాపై విద్యాశాఖ నిమ్మకు నీరెత్తడం వెనుక అంతర్యమేమిటి?**
- **బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ గౌడ్ తీవ్ర ఆగ్రహం**

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**



కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన వేళ, తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీ చేస్తున్నాయని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి విజయ్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చదువును వ్యాపారంగా మార్చి, సామాన్య, మధ్యతరగతి, ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ కుటుంబాల రక్తాన్ని జలగల్లా పీలుస్తున్న కార్పొరేట్ శక్తులపై చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పానుగంటి విజయ్ గౌడ్ మాట్లాడుతూ.. ఎల్‌కేజీ, యూకేజీ సీట్లకే లక్షల రూపాయల ఫీజులు వసూలు చేయడం ఏ రకమైన విద్యా విధానమని ప్రశ్నించారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఫీజ్ రెగ్యులేటరీ కమిటీల ఆదేశాలను తుంగలో తొక్కి యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతుంటే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. స్కూల్ ఆవరణలోనే పుస్తకాలు, యూనిఫామ్‌లు, బెల్టులు, షూస్ కొనాలని నిర్బంధిస్తూ.. బయట మార్కెట్ కంటే మూడు రెట్లు ఎక్కువ ధరలకు అమ్ముతూ కక్కుర్తి పడుతున్నారని మండిపడ్డారు.రాష్ట్రం లోని విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల నుంచి అందుతున్న మామూళ్ల మత్తులో మునిగిపోయారని విజయ్ గౌడ్ ధ్వజమెత్తారు. తనిఖీల పేరుతో నామమాత్రపు హడావుడి చేస్తూ, అక్రమ వసూళ్లపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. కనీసం ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా రవాణా, విద్యాశాఖ అధికారులు ఎందుకు కళ్ళు మూసుకున్నారని ప్రశ్నించారు.ఈ విద్యా దోపిడీపై ప్రభుత్వం వెంటనే స్పందించి, ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులను నియంత్రించే బలమైన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ వసూళ్లకు పాల్పడే పాఠశాలల గుర్తింపును రద్దు చేయకపోతే, బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులను ఏకం చేసి విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. పేద బిడ్డల చదువుల కోసం, విద్యా హక్కు రక్షణ కోసం తమ పోరాటం ఆపేది లేదని పానుగంటి విజయ్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొడిచేడు గ్రామ విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలలకే

- **గ్రామ సభ నిర్ణయం.**

**మోత్కూర్, జూన్ 15 వెలుతురు న్యూస్:**

సుమారు 23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం పొడిచేడు గ్రామపంచాయతీ గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.సోమవారం మోత్కూర్, అమ్మనబోలుకు చెందిన ప్రైవేట్ స్కూల్ బస్సులను గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జిట్ట సైదులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం గ్రామసభలో ప్రత్యేకంగా చర్చించి తీర్మానం చేశామని తెలిపారు. గ్రామంలోని విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే



చేరాలని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఇటీవలి కాలంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడంతో అనేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ఇతర సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం గ్రామస్తులు బాధ్యత అని అన్నారు. గ్రామసభ నిర్ణయానికి అనుగుణంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రచ్చ శివకుమార్, నల్ల రామనర్సయ్య, కడమంచి వెంకటేష్, కడమంచి రాంబాబు, ఓర్సు మల్లేష్, ఓర్సు గోపి, ఓర్సు వెంకన్న, బలికే లక్ష్మయ్య, అంబటి దామోదర్, జిట్టగిరి, పి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


# మట్టి కుంటల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి

- **నల్గొండ జేసీకి తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం వినతి**
- **కుమ్మరి వృత్తిదారుల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుంది**
- **తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం**

**నల్గొండ, జూన్ 15 (వెలుతురు):**

కుమ్మరి వృత్తిదారుల జీవనాధారమైన మట్టి కుంటాల పరిరక్షణ, వృత్తిదారుల సంక్షేమం, ఉపాధి అవకాశాల కల్పన, ప్రభుత్వ పథకాల సమర్థ అమలు కోసం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (TRKS) ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.జిల్లా వృత్తిదారుల సంఘం అధ్యక్షులు ఆమంచి శరత్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కుమ్మరి వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను జేసీ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా గ్రామాల్లో ఉన్న మట్టి కుంటాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, మట్టి కొరత కారణంగా సంప్రదాయ కుమ్మరి వృత్తి తీవ్ర సంక్షోభంలో పడిందని వివరించారు.

వృత్తిదారులకు ప్రత్యేక రాయితీలు, ఆర్థిక సహాయం, ముడి సరుకుల అందుబాటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా కుమ్మరి వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. మట్టి కుంటాల పరిరక్షణతో పాటు వృత్తిదారుల హక్కుల సాధన కోసం అవసరమైతే మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఆమంచి రాజలింగం, జిల్లా కన్వీనర్ రాదారపు బిక్షపతి, జిల్లా కో-కన్వీనర్ గంగాధరి వెంకటేశ్వర్లు, జిల్లా మాజీ అధ్యక్షులు నిమ్మనగోటి లింగయ్య, నల్గొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మనగోటి శ్యాంప్రసాద్, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎరిజాల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు నిదానంపల్లి వెంకటస్వామి, అర్రూరి బాలనర్సయ్య, ఆమంచి వెంకన్న, దుపాటి హరికృష్ణ, మీడియా విభాగం జిల్లా కన్వీనర్ ఏరుకొండ నాగరాజు, యువత విభాగం జిల్లా కన్వీనర్ ఏరుకొండ హరి, వృత్తిదారుల సంఘం నాయకులు కొయ్యడ చంద్రశేఖర్, బొడ్డుపల్లి ప్రసాద్, ఊట్కూరి యాదయ్య, బొడ్డుపల్లి మహేష్, యార యాదయ్య తదితరులు పాల్గొన్నారు.వినతిపత్రాన్ని



స్వీకరించిన జిల్లా జాయింట్ కలెక్టర్ సమస్యలను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.

**నినాదం:**

"మట్టి కుంటలు కాపాడాలి – కుమ్మరి వృత్తిని బతికించాలి...

వృత్తిదారుల హక్కుల కోసం పోరాటం కొనసాగాలి!"

మట్టి కుంటల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

కుమ్మరి వృత్తిదారులకు ప్రత్యేక రాయితీలు కోరిన సంఘం

నల్గొండ జేసీకి వినతిపత్రం సమర్పణ వృత్తిదారుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని హెచ్చరిక

రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకుల భారీ పాల్గొని విజయవంతం చేయాలి అని కోరారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో అన్నప్రసాద వితరణ



**నార్కట్ పల్లి వెలుతురు జూన్ 15:**

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దేవస్థానం ప్రాంగణంలో ప్రతి నెల పౌర్ణమి, అమావాస్య రోజులను పురస్కరించుకుని నిర్వహించే అన్నప్రసాద వితరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.అమావాస్య సందర్భంగా శ్రీ గోవిందమాంబ సమేత జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను దేవస్థానం అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి అనంతాచార్యులు నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహానైవేద్యం సమర్పించి, భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమానికి కామినేని ఆసుపత్రి జనరల్ సర్జరీ విభాగానికి చెందిన డాక్టర్ రవిపాటి శ్రీధర్, ఆయన ధర్మపత్ని జ్యోతి అన్నప్రసాద దాతలుగా వ్యవహరించారు.కార్యక్రమంలో అన్నప్రసాద వంటశాల ప్రధానురాలు ఏర్పుల శ్రీమతి సైదమ్మ, గుంటోజు రమేష్–సౌజన్య దంపతులు, ఉంద్రా లింగారెడ్డి–భాగ్యమ్మ దంపతులు, కర్నాటి శ్రీనివాసులు–రమాదేవి దంపతులు, గడ్డం ప్రవీణ్–లావణ్య దంపతులు, కొప్పు భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.అలాగే అన్నదాన శ్రీ, ధర్మసేవకులు గడగోజు సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# కోతి రాంపూర్ సెక్టర్‌లో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట' ర్యాలీ

- అంగన్‌వాడీల్లో ప్రైవేటుకు దీటుగా, కార్పొరేట్ స్థాయి విద్య.. సిడిపిఓ కవిత

**కరీంనగర్ వెలుతురు ప్రతినిధి జూన్ 15:**



కరీంనగర్ అర్బన్ ప్రాజెక్ట్ కోతిరాంపూర్ సెక్టార్ పరిధిలోని లక్ష్మి నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో 'అమ్మ మాట – అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని పురస్కరించుకుని సోమవారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల పునఃప్రారంభాన్ని అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు , కార్పొరేటర్లు మాసం గణేష్ , దే వసాని సరస్వతీ సత్యనారాయణ కలిసి అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐసీడీఎస్ సిడిపిఓ కవిత మాట్లాడుతూ, నేటి నుండి అంగన్‌వాడీ కేంద్రాలు పునః ప్రారంభమైనట్లు ప్రకటించారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ఆమె స్పష్టం చేశారు.కేంద్రాల్లో ప్రవేశపెట్టిన కొత్త ప్రీ-స్కూల్ కరికులమ్, లభిస్తున్న మౌలిక సదుపాయాలు పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడి ప్రీ-స్కూల్ యాక్టివిటీస్ ద్వారా పిల్లల్లో మేధోశక్తి పెరగడమే కాకుండా, మంచి అలవాట్లు, తోటి పిల్లలతో కలిసిమెలిసి ఉండే గుణం అలవడుతుంది." అని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న 38వ డివిజన్ కార్పొరేటర్ దేవసాని సరస్వతి – సత్యనారాయణ, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేష్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలలో కొత్తగా పిల్లల నమోదు (అడ్మిషన్లు) పెంచేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి అద్భుతమైన పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.విద్యారంభ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం ముగింపులో భాగంగా, అంగన్‌వాడీ విద్యను పూర్తి చేసుకుని ప్రాథమిక పాఠశాలల్లో చేరడానికి సిద్ధంగా ఉన్న 5 ప్లస్ (5+) సంవత్సరాల పిల్లలకు ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా 'విద్యారంభ సర్టిఫికెట్లను' పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిడిపిఓ కవితతో పాటు, కార్పొరేటర్లు మాసం గణేష్, దేవసాని సరస్వతి – సత్యనారాయణ, ఐసీడీఎస్ సూపర్వైజర్ ఎస్. అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, ఆర్పీలు, ఏఎన్ఎం, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ వెలుతురు జూన్ 15:**



కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపడుతున్న అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా 36వ డివిజన్‌లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.డివిజన్‌లోని ప్రధాన రహదారులు, అంతర్గత వీధులు, మురుగు కాలువలు, చెత్త సేకరణ కేంద్రాలను సందర్శించిన మేయర్ అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. రోడ్లపై పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించడంతో పాటు మురుగు కాలువల్లో నీటి నిల్వలు లేకుండా నిరంతరం శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు.నగరంలోని ప్రతి కాలనీ పరిశుభ్రంగా ఉండేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని మేయర్ పేర్కొన్నారు. దోమల వ్యాప్తిని నివారించేందుకు ఫాగింగ్, యాంటీ లార్వా మందుల పిచికారీ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, “పరిశుభ్రమైన కరీంనగర్ నిర్మాణం కోసం ప్రజల సహకారం అత్యంత అవసరం. చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలి. ప్రతి పౌరుడు తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే స్వచ్ఛమైన నగరాన్ని నిర్మించగలుగుతాం” అని అన్నారు.అనంతరం 22వ డివిజన్‌లో ఇటీవల కురిసిన గాలివాన కారణంగా విరిగిపడిన చెట్ల తొలగింపు పనులను మేయర్ పరిశీలించారు. రహదారులపై పడిన చెట్ల వల్ల ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ప్రమాదకరంగా ఉన్న చెట్లను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.నగరంలో అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య నిర్వహణకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా నగరపాలక సంస్థ నిరంతరం పనిచేస్తోందని మేయర్ తెలిపారు. నగరాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన, పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్, 22వ డివిజన్ కార్పొరేటర్ బండ రమణారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, డివిజన్ ప్రజలు, నగరపాలక సంస్థ అధికారులు, పారిశుధ్య సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ చేసిన కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్

**కరీంనగర్ వెలుతురు జూన్ 15:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడి బాట – మనబడి మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా... 49వ డివిజన్ పరిధిలోని కురుమవాడలో గల రాంనగర్ ప్రభుత్వ హైస్కూల్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులను పంపిణీ చేశారు.అనంతరం కార్పొరేటర్ లక్ష్మి ప్రకాష్ మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయని, ఉపాధ్యాయులు మరింత కృషి చేసి స్కూల్లో విద్యార్థుల సంఖ్యను (ఎన్‌రోల్‌మెంట్) పెంచాలని కోరారు. అలాగే, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో త్వరలోనే పాఠశాలలో శుద్ధి చేసిన తాగునీటి కోసం ఆర్ఓ ప్లాంట్‌ను, విద్యార్థుల సౌకర్యార్థం నూతన మరుగుదొడ్లను నిర్మిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో స్థానిక మండల విద్యాధికారి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భద్రయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, చంద్రకళ, శోభారాణి, రమాదేవి, ప్రభాకర్ రెడ్డి, మంజుల, గాయత్రీ దేవి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన లక్ష్మి సుదర్శన యాగం

- భక్తి క్షేత్రంగా నారాయణఖేడ్
- అధిక జేష్ట మాస అద్భుత ఫలితం
- మాధవానంద సరస్వతీ స్వామీజీ

**వెలుతురు నారాయణఖేడ్ జూన్ 15 :**

సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలోని మహతి జ్యోతిష్యాలయంలో అధిక జ్యేష్ట మాసాన్ని పురస్కరించుకొని గత నెల రోజులుగా కొనసాగిన లక్ష్మి సుదర్శన యాగం సోమవారం అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమంలో రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామీజీ, బ్రహ్మశ్రీ గురురాజ్ శర్మ, శిష్య బృందం ఆధ్వర్యంలో వేదఘోషల మధ్య, భక్తుల హర్షధ్వానాల నడుమ, గత నెల రోజులుగా అత్యంత వైభవంగా కొనసాగిన శ్రీ లక్ష్మి సుదర్శన మహాయాగం పూర్ణాహుతి కార్యక్రమంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపద, ఐశ్వర్యం, ఆరోగ్యం, శాంతి, శత్రు నివారణ మరియు సర్వలోక క్షేమం కోసం నిర్వహించిన ఈ మహాయాగం ద్వారా సమాజానికి శుభ ఫలితాలు కలుగుతాయన్నారు.ఈ నెల రోజుల యాగంలో పాల్గొన్న వేద పండితులు,యజ్ఞకర్తలు, దాతలు, సేవకులు మరియు భక్తులందరికీ ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహం బతుకు ఆగంపై...

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం సచివాలయంలో మంత్రి సీతక్క సమక్షంలో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనితా రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఒఝూ, తరుణీ ఫౌండర్స్ మమతా రఘువీర్, రఘువీర్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, బాల్య వివాహం ఒక కుటుంబ సమస్య మాత్రమే కాదని, అది బాలికల భవిష్యత్తును ప్రభావితం చేసే సామాజిక సమస్య అని పేర్కొన్నారు. బాల్య వివాహాల కారణంగా బాలికల విద్య మధ్యలోనే ఆగిపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తడం, ఆర్థిక స్వావలంబన దెబ్బతినడం వంటి అనేక ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. బాల్య వివాహం-బతుకు ఆగం అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోషల్ మీడియా కేంద్రంగా ఈ ప్రచారం మరింత విస్తృతంగా జరగాలన్నారు.తెలంగాణలో బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణల నివారణకు ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, ఇప్పుడు తరుణి వంటి అనుభవజ్ఞ సంస్థ సహకారంతో ఈ ప్రయత్నాలను మరింత విస్తృత స్థాయిలో తీసుకెళ్తామని తెలిపారు.

గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బాలికలకు వారి హక్కులు, ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.

ఈ ఒప్పందం ద్వారా అంగన్‌వాడీ సిబ్బంది, సూపర్వైజర్లు, సీడీపీవోలు, ఇతర శాఖల క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణలు అందించనున్నట్లు మంత్రి వెల్లడించారు. అలాగే సామాజిక మాధ్యమాలు, డిజిటల్ ప్రచార కార్యక్రమాల ద్వారా బాల్య వివాహాల దుష్పరిణామాలు, మైనర్ గర్భధారణల ప్రమాదాలపై విస్తృత ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.బాలికల విద్య, ఆరోగ్యం, సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, “ప్రతి బాలిక తన కలలను సాకారం చేసుకునే వాతావరణం కల్పించడం మనందరి బాధ్యత.

బాల్య వివాహాలకు పూర్తిగా ముగింపు పలకడానికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసి పనిచేయాలి” అని పిలుపునిచ్చారు.తరుణి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ మమతా రఘువీర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి బాల్య వివాహాలు, మైనర్ గర్భధారణల తగ్గింపునకు సాంకేతిక సహకారం, అవగాహన కార్యక్రమాలు, శిక్షణలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# 19 నుంచి రాష్ట్రవ్యాప్తంగా...

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు వేగంగా విస్తరిస్తూ రాబోయే 3 నుంచి 4 రోజుల్లో తెలంగాణ అంతటా విస్తరించే అవకాశం ఉందని, ముఖ్యంగా ఈ నెల 19వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు ఊపందుకుని వారం రోజులపాటు కొనసాగవచ్చని వాతావరణ శాఖ అంచనాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం మంత్రి గారు రాష్ట్రంలోని అన్ని జిల్లాలను అప్రమత్తం చేస్తూ అధికారులతో సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు.నైరుతి రుతుపవనాలు ఈ నెల 8న దక్షిణ తెలంగాణలోకి ప్రవేశించి జోగులాంబ గద్వాల జిల్లాను ఆవరించగా, ప్రస్తుతం హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా ఉత్తర సరిహద్దు కొనసాగుతోందన్నారు.

జూన్ 14 నాటికి దక్షిణ తెలంగాణలోని అన్ని జిల్లాలు, మధ్య తెలంగాణలోని చాలా జిల్లాలను రుతుపవనాలు తాకాయని తెలిపారు. రాష్ట్రంలో జూన్ 1 నుంచి ఇప్పటి వరకు 49.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా, సాధారణ వర్షపాతం 54.9 మిల్లీమీటర్లతో పోలిస్తే సుమారు 10 శాతం లోటు ఉందని పేర్కొన్నారు. వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, విపత్తుల నిర్వహణ శాఖ సిబ్బందితో నిరంతరం సమన్వయం కొనసాగించాలని మంత్రి స్పష్టం చేశారు. వర్షాల తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వర్షాకాలం ముగిసే వరకు అన్ని జిల్లాల అధికారులు నిరంతర అప్రమత్తతతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

# సమయపాలన పాటించని ఉద్యోగులపై మేయర్ ఆగ్రహం

- సకాలంలో విధులకు హాజరు కావాలని ఆదేశం

**కరీంనగర్ వెలుతురు జూన్ 15:**



కరీంనగర్ నగరపాలక సంస్థలో కొంతమంది ఉద్యోగులు, అధికారులు విధి నిర్వహణకు సరైన సమయానికి హాజరు కావడం లేదనే సమాచారంతో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయంలో పలువురు ఉద్యోగులు నిర్ణీత సమయానికి హాజరు కాకపోవడాన్ని గమనించిన మేయర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ సేవలో ఉన్న ప్రతి ఉద్యోగి సమయపాలన పాటించడం విధిగా భావించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సూచించారు.నగరపాలక సంస్థలో ప్రజలకు సంబంధించిన అనేక సేవలు ప్రతిరోజూ అందించాల్సి ఉంటుందని, ఉద్యోగులు ఆలస్యంగా రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని మేయర్ పేర్కొన్నారు. ఇకపై అన్ని శాఖల అధికారులు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరై తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.అనవసరంగా ఆలస్యంగా హాజరయ్యే ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని మేయర్ స్పష్టం చేశారు. ప్రజాసేవలో క్రమశిక్షణ, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రతి ఉద్యోగి విధి అని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 1969 తెలంగాణ ఉద్యమకారుల జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**కరీంనగర్ వెలుతురు జూన్ 15:**

1969 తెలంగాణ ఉద్యమకారుల సమావేశం కరీంనగర్‌లో రాష్ట్ర అధ్యక్షుడు చక్రపాణి రామరాజు, జిల్లా అధ్యక్షుడు తాటె మనోహర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మోసం అంజయ్యను ఎన్నుకోగా, గౌరవ సలహాదారులుగా తాటె మనోహర్, డా. డి. విద్యాసాగర్‌లను నియమించారు.జిల్లా అధ్యక్షుడిగా కత్తురోజు రాజమణి, జనరల్ సెక్రటరీగా కంకటి కనుకయ్య, కోశాధికారిగా సిరికొండ వెంకటేశంలు ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్లుగా ఎస్. సంపత్ కుమార్, ఊర్ల అంజలిలను ఎంపిక చేశారు.జాయింట్ సెక్రటరీలుగా చిందు మల్లయ్య, వంగల గణపతిరెడ్డిలను నియమించగా, జిల్లా ఆర్గనైజర్‌గా జి. కిషన్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యుడిగా గుజ్జేటి లక్ష్మయ్యకు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమం, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడం, ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చించారు. నూతన కమిటీ సభ్యులు సంస్థ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.



# ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అభాండాలు నిరాధారం ఆరోపణలు చేస్తోంది

- అభ్యంతరాలు ఉంటే సంబంధిత ప్రతినిధులు వెంటనే తెలియజేయవచ్చని సూచన
- దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల తొలగింపే ఎస్ఐఆర్ లక్ష్యమని స్పష్టం
- ఎన్నికల ప్రక్రియను రాజకీయ రంగు పులమొద్దని హితవు
- ఎస్ఐఆర్‌కు భాజపా లేదా కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేదని వ్యాఖ్య
- ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదని సూచన

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు వాస్తవాలకు విరుద్ధమని తెలంగాణ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. ఎన్నికల కమిషన్‌పై రాజకీయ విమర్శలు చేయడం ద్వారా ప్రజల్లో అనవసర అనుమానాలు రేకెత్తించే ప్రయత్నం జరుగుతోందని ఆయన విమర్శించారు.హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రామచందర్‌రావు, ఎన్నికల వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతున్న కాంగ్రెస్ పార్టీ తన గత చరిత్రను ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. గతంలో ప్రధాన ఎన్నికల కమిషనర్లకు పద్మ పురస్కారాలు ఇవ్వడం, రాజ్యసభ సభ్యత్వాలు కల్పించడం వంటి నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వాలే తీసుకున్నాయని గుర్తు చేశారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమీక్ష (ఎస్ఐఆర్) ప్రక్రియపై వస్తున్న విమర్శలను కూడా ఆయన ఖండించారు. ఈ ప్రక్రియ కొత్తగా ప్రారంభించినది కాదని, గతంలో ఇప్పటికే 12 సార్లు అమలైందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, ఖచ్చితత్వం కోసం ఎన్నికల కమిషన్ నిర్దిష్ట వ్యవధుల్లో ఇలాంటి చర్యలు చేపడుతుందని చెప్పారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి రాజకీయ పార్టీకి బూత్ స్థాయి ఏజెంట్లను (బీఎల్ఏ-2) నియమించుకునే అవకాశం ఉంటుందని రామచందర్‌రావు వివరించారు. ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు, అభ్యంతరాలు లేదా అనుమానాస్పద అంశాలు ఉంటే ఆయా పార్టీల ప్రతినిధులు వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చన్నారు.ఈ ప్రక్రియలో లక్ష్యం కేవలం దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్లు, అర్హత లేని పేర్లను గుర్తించి తొలగించడం మాత్రమేనని స్పష్టం చేశారు. చట్టబద్ధమైన ఓటర్ల హక్కులకు ఎలాంటి భంగం కలగకుండా ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఎస్ఐఆర్ ప్రక్రియను రాజకీయ కోణంలో చూడడం సరికాదని రామచందర్‌రావు అన్నారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా పనిచేస్తోందని, దాని చర్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం తగదని వ్యాఖ్యానించారు.ప్రత్యేక ఓటరు జాబితా సమీక్షకు భారతీయ జనతా పార్టీ లేదా కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు.

ఇది పూర్తిగా ఎన్నికల కమిషన్ పరిధిలో జరిగే పరిపాలనా ప్రక్రియ అని తెలిపారు.ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అపోహలు, అనుమానాలు సృష్టించే బదులు రాజకీయ పార్టీలు నిర్మాణాత్మక సూచనలు చేయాలని రామచందర్‌రావు సూచించారు. పారదర్శక ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## స్కూల్ బస్సులపై ఆర్టీఏ కొరడా



- రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల వాహనాల తనిఖీలు
- వెయ్యికిపైగా స్కూల్ బస్సుల పరిశీలన
- నిబంధనలు ఉల్లంఘించిన బస్సులపై కేసులు
- 150కుపైగా వాహనాలపై చర్యలు
- ఫిట్‌నెస్ లేని బస్సులపై కఠిన నిర్ణయం
- 35 విద్యాసంస్థల వాహనాల సీజ్
- విద్యార్థుల భద్రతే ప్రధాన లక్ష్యమన్న అధికారులు
- రవాణా నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి
- యాజమాన్యాలకు హెచ్చరికలు జారీ
- తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

తెలంగాణలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై పాఠశాలలు తెరుచుకున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ రవాణాశాఖ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలకు విద్యార్థులను తరలిస్తున్న వాహనాలు నిబంధనల ప్రకారం నడుస్తున్నాయా లేదా అన్న అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఇవాళ వెయ్యికిపైగా స్కూల్ బస్సులను ఆర్టీఏ అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, బీమా, పర్మిట్లు, అత్యవసర భద్రతా పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, అగ్నిమాపక పరికరాలు, డ్రైవర్ల అర్హతలు, వాహనాల సాంకేతిక స్థితి వంటి అంశాలను పరిశీలించారు.తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 150కుపైగా స్కూల్ బస్సులను గుర్తించిన అధికారులు వాటిపై కేసులు నమోదు చేశారు. కొన్ని వాహనాల్లో అవసరమైన భద్రతా ప్రమాణాలు లేకపోవడం, మరికొన్నింటిలో పత్రాలు సక్రమంగా లేకపోవడం వంటి ఉల్లంఘనలు బయటపడ్డాయి.అదేవిధంగా ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేకుండా విద్యార్థులను తరలిస్తున్న 35 విద్యాసంస్థల వాహనాలను అధికారులు సీజ్ చేశారు. విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదకరంగా మారే పరిస్థితులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.విద్యాసంస్థల యాజమాన్యాలు రవాణా నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ బస్సుల తనిఖీలు రానున్న రోజుల్లో కూడా కొనసాగుతాయని రవాణాశాఖ అధికారులు వెల్లడించారు.

## వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి





- గర్భిణీ స్త్రీల సేవలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పకడ్బందీగా అందించాలి
- డా. పుట్ల శ్రీనివాస్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి హైదరాబాద్

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

సోమవారం రోజున నాంపల్లి క్లస్టర్ పరిధిలోని చింతల్ బస్తి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, ల్యాబ్, వివిధ రికార్డులు మరియు పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు.పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క వివిధ ఆరోగ్య కార్యక్రమాల, పథకాల యొక్క లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి సమీక్షించారు. అన్ని లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నాన్ కమ్యూనికేబుల్ డిసీస్ , కమ్యూనికేబుల్ డీసీసీకు ప్రాధాన్యత ఇవ్వాలని వైద్యులు సిబ్బందికి ,సూచించారు.వచ్చే వర్షాకాలంలో వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు , మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి , వ్యాధుల ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం సిబ్బందికి సమయపాలన పాటిస్తూ, రికార్డులను సక్రమంగా నిర్వహించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే UPHC పరిధిలోని పేద ప్రజలకు అన్ని రకాల ఆరోగ్య సేవలు, పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ తనిఖీ సందర్భముగా UPHC మరియు RBSK మెడికల్ ఆఫీసర్స్ మరియు సిబ్బంది హాజరైనారు.

## మొయినాబాద్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో పాల్గొన్న శ్రీజ్యోతి భీమ్ భరత్



**మొయినాబాద్ వెలుతురు జూన్ 15:**

మొయినాబాద్ మండల పరిధిలోని నదీమ్ నగర్ గ్రామంలోని కస్తూర్బా ప్రభుత్వ బాలికల పాఠశాలలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారి జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం రోజున విద్యార్థులకు బోధనోపకరణలు అందించి వారితో కలిసి భోజనం చేశారు, రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే KLR, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహా రెడ్డి, చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్ పామేనా, ముదిరాజ్ చైర్మన్ జ్ఞానేశ్వర్, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల అధ్యకులు మామయ్య, చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు మున్సిపల్ చైర్మన్ లు ,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు, జిల్లా నాయకులు, మండల నాయకులు, సర్పంచులు ఎంపిటీసీలు,మున్సిపల్ కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు,మాజీ ఎంపిటీసీలు,మాజీ సర్పంచులు,కాంగ్రెస్ అనుబంధ సంఘాలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,ఎస్ సి సెల్ , ఎస్ టి సెల్ , బీసీ సెల్ , మైనార్టీ సెల్ , NSUI నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలి

**విద్యాశాఖ ఏడీకి టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) వినతి**

**కొత్తగూడెం, వెలుతురు జూన్ 15:**

జర్నలిస్టుల పిల్లల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) హెచ్–143 యూనియన్ నాయకులు జిల్లా విద్యాశాఖ ఏడీ శంభూ ప్రసాద్‌ను కోరారు.ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్షుడు కల్లోజి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎండి షఫీ ఆధ్వర్యంలో సోమవారం ఏడీకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సమాచారాన్ని అందించే క్రమంలో జర్నలిస్టులు అనేక సవాళ్లు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరుగుతున్న విద్యా ఖర్చుల కారణంగా జర్నలిస్టుల కుటుంబాలపై అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. జర్నలిస్టుల పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎయిడెడ్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.<

రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఈ అంశంపై సానుకూలంగా స్పందించి జర్నలిస్టుల సంక్షేమానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.జర్నలిస్టుల వినతిపై జిల్లా విద్యాశాఖ ఏడీ శంభూ ప్రసాద్ సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని పాఠశాలలకు జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీ అంశంపై త్వరలోనే వారి పేర్ల ఆధారంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.విద్యాశాఖ ఏడీ ఇచ్చిన హామీపై టీయూడబ్ల్యూజే నాయకులు, స్థానిక జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) హెచ్–143 యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అచ్చిన ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కాగితపు వెంకటేశ్వర్లు, టెంజు జిల్లా అధ్యక్షుడు వట్టికొండ రవి, ప్రచార కార్యదర్శి కృష్ణంరాజు, ప్రతినిధులు కృష్ణారావు, ప్రవీణ్, శామ్, నరేష్, సూరి, ఫహీమ్, సురేష్, మొగిలి, రాము, షకీల్, రబ్బాని, రాందాస్, లక్ష్మణ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ్‌ల అభ్యున్నతికి ఈసీజీ సేవలు ఆదర్శనీయం: డాక్టర్ బండి సాయన్న గౌడ్

- విద్యతోనే సమాజ ప్రగతి సాధ్యం
- ఆంధ్రప్రదేశ్‌లో గోపా రాష్ట్ర శాఖ ఏర్పాటు అవసరం
- ప్రతిభను ప్రోత్సహిస్తేనే భావి భారతం బలోపేతం
- ఆడపిల్ల చదువు సమాజానికి వెలుగునిచ్చే మహాశక్తి

**అమరావతి వెలుతురు జూన్ 15:**





గౌడ్ సమాజ అభ్యున్నతికి విద్యనే ప్రధాన ఆయుధంగా భావించి విద్యా, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ అండ్ కెరీర్ కౌన్సిలింగ్ ఫర్ గౌడ్స్ (ఈసీజీ) సంస్థ సేవలు ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్ర గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పేర్కొన్నారు.అమరావతిలో ఈసీజీ ఆధ్వర్యంలో పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ (12వ తరగతి) పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా డాక్టర్ సాయన్న గౌడ్ మాట్లాడుతూ, "విద్య మాత్రమే జీవితాలను మార్చగల మహాశక్తి. సమాజంలోని అనేక సమస్యలకు పరిష్కారం చూపగల సాధనం చదువు. చదువుకున్న వ్యక్తి దేశానికి శక్తి, కుటుంబానికి ఆధారం. ఆడపిల్ల చదువు సమాజానికి వెలుగు. ప్రతి గౌడ్ కుటుంబం తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి" అని పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో గౌడ్ అధికారుల, ఉద్యోగుల, వృత్తి నిపుణుల సమన్వయంతో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించేందుకు గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖను తక్షణమే ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. దీనివల్ల సమాజ అభివృద్ధికి మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ పలగాని శ్రీనివాస్ రావు గౌడ్ సభాధ్యక్షత వహించారు.గోపా ఉపాధ్యక్షులు చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్ జాతి చరిత్ర, సాంస్కృతిక వైభవం, సమాజ సేవా సంప్రదాయాలను వివరించారు. గౌడ్ కుటుంబ సభ్యులు తమ పేర్లకు విధిగా "గౌడ్" అనే ఇంటిపేరును జోడించడం ద్వారా సామాజిక గుర్తింపును బలోపేతం చేసుకోవచ్చని అభిప్రాయపడ్డారు.గోపా ఆర్గనైజింగ్ సెక్రటరీలు మరిపల్లి కళ్యాణ్ చక్రవర్తి గౌడ్, గుడేపూరి సాయి వేణు గౌడ్ విద్య ప్రాధాన్యతను సవివరంగా వివరిస్తూ, జనాభా ప్రాతిపదికన గౌడ్ సమాజానికి లభించాల్సిన అవకాశాలు, ప్రాతినిధ్యాన్ని సాధించేందుకు యువత విద్య, అవగాహన, సామాజిక చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గోపా స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రచురించిన గోపా సావెనీర్‌ను సభలో ఆవిష్కరించారు.అదేవిధంగా స్థానిక నాయకులు డాక్టర్ ఈ.వి. నారాయణరావు గౌడ్, మారుబోయిన శివప్రసాద్ గౌడ్, మేక శేషగిరిరావు గౌడ్, డాక్టర్ చప్పిడి కృష్ణ గౌడ్, రాయన శాంతికుమార్ గౌడ్, చిటికెన మురళీకృష్ణ గౌడ్, చిలక చంద్రమౌళి గౌడ్, వాక రాంగోపాల్ గౌడ్, చెల్లుబోయిన శ్రీనివాస్ గౌడ్, కారంకి రంగారావు గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, కంచెర్ల కాశయ్య గౌడ్, సాంబశివరావు గౌడ్, వీరంకి రాజ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని విద్య ప్రాధాన్యత, గౌడ్ సమాజ ఐక్యత, యువత భవిష్యత్ నిర్మాణంపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా భావితరాల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, సమాజ అభ్యున్నతికి బాటలు వేయవచ్చని వక్తలు అభిప్రాయపడ్డారు.విద్య ద్వారా సమాజ పురోగతిని సాధించాలనే లక్ష్యంతో ఈసీజీ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి గౌడ్ సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని పలువురు ఆకాంక్షించారు.

# అమ్మకు అక్షరమాల గ్రాండ్ సక్సెస్

- పరీక్షకు హాజరైన వారిలో 83.3 శాతం మహిళలు ఉత్తీర్ణత
- పదో తరగతి పరీక్షలు రాసేందుకు అర్హత పొందిన లక్షలాది మంది మహిళలు

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

నిరక్షరాస్యత నిర్మూలన, మహిళా సాధికారత లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. మహిళా స్వయం సహాయక సంఘాల నిరక్షరాస్య సభ్యులకు అక్షరాస్యతను అందించాలనే సంకల్పంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విశేష ఫలితాలను అందించింది. తాజాగా నిర్వహించిన పరీక్షల్లో హాజరైన మహిళల్లో 83.3 శాతం మంది ఉత్తీర్ణత సాధించడం కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది మహిళలకు అక్షరాస్యత బోధన అందించగా, వారిలో 6 లక్షల 12 వేల మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు రాసిన వారిలో 5 లక్షల 10 వేల మందికి పైగా మహిళలు ఉత్తీర్ణత సాధించారు. ఈ విజయంతో లక్షలాది మంది మహిళలు ఇకపై పదో తరగతి పరీక్షలు రాసేందుకు అర్హత పొందారు. దీంతో వారి విద్యాభ్యాసానికి కొత్త మార్గాలు తెరుచుకున్నాయి.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క స్పందిస్తూ, ఇది కేవలం ప్రభుత్వ కార్యక్రమం విజయం మాత్రమే కాదని, రాష్ట్ర మహిళల సంకల్పం, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని అన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వహిస్తూ విద్యను అభ్యసించి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతి మహిళ అభినందనీయురాలని పేర్కొన్నారు.అక్షరాస్యత సాధించడం ద్వారా మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు కుటుంబాల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి కూడా ఇది దోహదపడుతుందని మంత్రి తెలిపారు. చదువు లేక ఎన్నో అవకాశాలను కోల్పోయిన మహిళలకు "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం కొత్త జీవితాన్ని అందించిందని పేర్కొన్నారు.పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన మహిళలు అక్కడితో చదువును ఆపకుండా పదో తరగతి, ఇంటర్మీడియట్ తదితర ఉన్నత విద్యను కొనసాగించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, ఉత్తీర్ణులైన మహిళలను తదుపరి విద్యా కార్యక్రమాల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల్లో "అమ్మకు అక్షరమాల" ఒక మైలురాయిగా నిలిచిందని, అక్షరాస్యత నుంచి ఉన్నత విద్య వరకు మహిళలను ముందుకు నడిపించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఒక్క మహిళ కూడా నిరక్షరాస్యురాలిగా మిగలకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.



# జడ్జిల నియామకాల్లో తెలంగాణ అడ్వకేట్స్ కు ప్రాతినిధ్యం ఇవ్వాలి

- తెలంగాణ అడ్వకేట్స్ అసోసియేషన్ డిమాండ్
- అధ్యక్షుడు సురేందర్ రెడ్డి నేతృత్వంలో ఏకగ్రీవ తీర్మానం
- సామాజిక న్యాయం, సముచిత ప్రాతినిధ్యంపై సీనియర్ న్యాయవాదుల గళం

**హైదరాబాద్, వెలుతురు జూన్ 15:**



హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో తెలంగాణకు చెందిన అర్హులైన న్యాయవాదులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ప్రాంతీయ ప్రాతినిధ్యం, సామాజిక న్యాయం ప్రతిబింబించేలా న్యాయవ్యవస్థ ఉండాలని స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్. సురేందర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం తెలంగాణ హైకోర్టులో జరిగిన అత్యవసర సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు డి.ఎల్. పాండు, కార్యదర్శులు పీ. శ్రవణ్ కుమార్ గౌడ్, కె. నిరంజన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పీ. కృష్ణ కీర్తన, ఖజాంచి బి. బాలాజీ, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి జె. విష్ణువర్ధన్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. హైకోర్టు బెంచ్‌కు ఎంపిక చేసే న్యాయమూర్తుల నియామకాల్లో సామాజిక న్యాయాన్ని పాటించడంతో పాటు అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని సమావేశం అభిప్రాయపడింది. తెలంగాణలో ప్రతిభావంతులు, అనుభవజ్ఞులు, నిబద్ధత కలిగిన న్యాయవాదులు ఎంతోమంది ఉన్నారని, వారికి తగిన గుర్తింపు దక్కాల్సిన అవసరం ఉందని సీనియర్ న్యాయవాదులు వెల్లడించారు. న్యాయమూర్తుల ఎంపికలో కేవలం ప్రతిభ మాత్రమే కాకుండా ప్రాంతీయ ఆకాంక్షలు, ప్రజల భావోద్వేగాలు, సమగ్ర ప్రాతినిధ్యం కూడా పరిగణనలోకి తీసుకోవాలని వారు సూచించారు. ఈ అంశంపై భారత ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు కొలీజియం సభ్యులు, కేంద్ర న్యాయశాఖ మంత్రి, తెలంగాణ గవర్నర్, ముఖ్యమంత్రి, అలాగే వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులకు వినతిపత్రాలు సమర్పించాలని అసోసియేషన్ నిర్ణయించింది. దాంతోపాటు, న్యాయమూర్తుల నియామకాల్లో పారదర్శకత, న్యాయం, తెలంగాణకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ జూన్ 17న తెలంగాణ హైకోర్టు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. "ప్రజల వైవిధ్యం, ఆకాంక్షలు, సామాజిక వాస్తవాలు న్యాయవ్యవస్థలో ప్రతిబింబించాలి. తెలంగాణకు హైకోర్టు బెంచ్‌లో సముచిత ప్రాతినిధ్యం దక్కాల్సిందే" అని అసోసియేషన్ తన తీర్మానంలో స్పష్టం చేసింది.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి శ్రీ గురు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సేవలు ప్రశంసించిన టిజేఏసీ చైర్మన్ డా“ సగరపు ప్రసాద్

**హైదరాబాద్, వెలుతురు జూన్ 15 :**

పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శ్రీ గురు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సేవలు అభినందనీయమని తెలంగాణ జేఏసీ చైర్మన్ డా.సగరపు ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం శ్రీ గురు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఎ.సుదర్శన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా డా.సగరపు ప్రసాద్ మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ ఎన్నో వేల మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడంలో శ్రీ గురు ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ కీలక పాత్ర పోషించాయని అన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని పోటీ ప్రపంచానికి సిద్ధం చేయడంలో సంస్థ నిర్వహణ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని ఆయన పేర్కొన్నారు. విద్య ద్వారా సమాజాభివృద్ధి సాధ్యమవుతుందనే లక్ష్యంతో సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు ఇతర విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ఎండీ ఎ.సుదర్శన్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్యను ప్రతి విద్యార్థికి అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తూ, వారి విద్యా ప్రగతికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు. ఈ భేటీలో విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, భవిష్యత్తులో చేపట్టాల్సిన విద్యా కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిసింది. తెలంగాణ జేఏసీ చైర్మన్ డా.సగరపు ప్రసాద్ సంస్థ నిర్వహణకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# తెలంగాణను కించపరిచే వ్యాఖ్యలు మానుకోవాలి: మహేష్ కుమార్ గౌడ్

- **పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ తీవ్ర ఆగ్రహం**
- **తెలంగాణ ఆవిర్భావాన్ని అవమానించడం సరికాదని హెచ్చరిక**
- **బీజేపీ ఆడించే తోలుబొమ్మలా పవన్ వ్యవహరిస్తున్నారని విమర్శ**
- **తెలంగాణ ఉద్యమంలో పవన్ పాత్ర ఏమిటని ప్రశ్న**
- **అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ వైపు ఏపీ చూస్తోందని వ్యాఖ్య**
- **పవన్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మౌనం అనుమానాలకు తావిస్తోందని ఆరోపణ**

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

పవన్ కల్యాణ్ తెలంగాణను పదేపదే కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావాన్ని అవమానించే ప్రయత్నాలు కొత్తకాదని, గతంలోనూ బీజేపీ నేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేశారని అన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది యువకులు, విద్యార్థులు, ఉద్యమకారులు త్యాగాలు చేశారని, చివరకు కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేశారని గుర్తుచేశారు. అలాంటి చారిత్రక అంశాలను విస్మరించి మాట్లాడటం బాధాకరమన్నారు.పవన్ కల్యాణ్ బీజేపీ ఆడించే తోలుబొమ్మలా వ్యవహరిస్తున్నారని ఆరోపించిన మహేష్ కుమార్ గౌడ్, ఇది సినిమా కాదని, ఇష్టాను సారంగా డైలాగులు చెప్పడానికి రాజకీయాలు వేదిక కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల ఆదరణతోనే పవన్ సినీ హీరోగా ఎదిగారని, ఇప్పుడు అదే తెలంగాణను అవమానించడం తగదన్నారు.ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన పవన్ కల్యాణ్, తెలంగాణ రాజకీయాలపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయాల్లో ఆయన ఇంకా చాలా నేర్చుకోవాల్సి ఉందన్నారు.కాంగ్రెస్ చరిత్ర, దేశ నిర్మాణంలో నెహ్రూ, గాంధీ కుటుంబం చేసిన త్యాగాల గురించి తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేయాలంటే వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని అన్నారు.విభజనను వ్యతిరేకిస్తూ పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. రెండు తెలుగు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి అభివృద్ధి చెందాలని కోరు కుంటున్నామని, అయితే తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను సహించబోమని హెచ్చరించారు.పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించకపోవడం వెనుక రాజకీయ ఒప్పందాలు ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బీజేపీ, పవన్ కల్యాణ్ మధ్య అంతర్గత అవగాహన ఉందని ఆయన విమర్శించారు.



# ఆరుట్ల గ్రామం నుంచి సరికొత్త విద్యా విప్లవానికి శ్రీకారం

- **జూన్ 17న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి రాక**
- **ప్రజలు, తల్లిదండ్రులు భారీ సంఖ్యలో పాల్గొనాలి**
- **తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ**

**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

మంచాల మండలంఆరుట్ల గ్రామం నుంచి తెలంగాణలో సరికొత్త విద్యా విప్లవానికి శ్రీకారం చుడుతున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్న కుమార్ శర్మ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పైలట్ ప్రాజెక్టు కింద నిర్మించిన మొట్టమొదటి తెలంగాణ పబ్లిక్ స్కూల్ (TPS) ప్రారంభోత్సవానికి జూన్ 17న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి విచ్చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.ఆయన మాట్లాడుతూ జూన్ 17న ఉదయం 9:30 గంటలకు హెలికాప్టర్ ద్వారాఆరుట్ల గ్రామానికి చేరుకోనున్న ముఖ్యమంత్రి తొలుత తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఆధునిక సౌకర్యాలను పరిశీలిస్తారని చెప్పారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అల్పాహార పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరిస్తారని పేర్కొన్నారు.తదుపరి ప్రాథమిక పాఠశాల భవనం, క్రీడా ప్రాంగణం, కంప్యూటర్ ల్యాబ్ తదితర సౌకర్యాలను పరిశీలించిన అనంతరం ఉదయం 11 గంటలకు నిర్వహించే బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారని తెలిపారు.తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి సంబంధించి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నాయకత్వంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ప్రసన్న కుమార్ శర్మ తెలిపారు. హెలిప్యాడ్, బహిరంగ సభా వేదిక, పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి అవసరమైన జనసమీకరణ, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రజలకు పిలుపునిస్తూ, తెలంగాణ విద్యా రంగంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలవబోతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవానికి తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.పదేళ్ల విధ్వంసం అనంతరం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణాన్ని చేపట్టిందని ప్రసన్న కుమార్ శర్మ అన్నారు. దళితులు, గిరిజనులు, బీసీలు, మైనార్టీలు, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ వ్యవస్థను ప్రభుత్వం తీసుకొస్తోందని పేర్కొన్నారు.ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలను చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని, నేడు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపడం కాంగ్రెస్ ప్రభుత్వ విద్యా సంస్కరణల విజయానికి నిదర్శనమని అన్నారు. విద్యా రంగంలో జరుగుతున్న మార్పుల్లో తల్లిదండ్రులు కూడా భాగస్వాములై తమ పిల్లల బంగారు భవిష్యత్తు నిర్మాణంలో తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర IT & Industry's మంత్రి గారు డి.శ్రీదర్ బాబు గారు మరియు సహచర మంత్రులు పాల్గొంటారు.ఆరుట్ల లో ప్రారంభమవుతున్న ఈ ప్రాజెక్టు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయబోయే విద్యా సంస్కరణలకు నమూనాగా నిలుస్తుందని, భవిష్యత్తులో ఇలాంటి ఆధునిక పాఠశాలలను తెలంగాణ అంతటా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.మొట్టమొదటిసారిగా మంచాల మండలానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని ప్రసన్న కుమార్ శర్మ తెలిపారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



# వ్యక్తిగత కక్షతో ఆశా వర్కర్ వేతనంలో కోత

- **తీరు మారని ఉప్పల్ పిహెచ్ సీ సిబ్బంది**
- **కక్ష సాధింపు ధోరణితో కింది స్థాయి ఆశలకు వేదింపులు**

**ఉప్పల్ వెలుతురు జూన్ 15:**

మేడ్చల్ జిల్లా జిల్లాలో ఉప్పల్ పప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక ప్రత్యేక గుర్తింపు పొందింది ఇప్పుడు పరిస్థితి పూర్తిగా విరుద్ధం అని పలువురు ప్రజలు తోటి హాస్పిటల్ సిబ్బంది తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.



ఉప్పల్ పీ హెచ్ సీ లో జరుగుతున్న నిర్వాకం ఆశా వర్కర్ల సంఘానికి బాధితురాలు పిర్యాదు చేయడం జరిగింది గత ఆరు నెలలుగా కక్షసాధింపు ధోరణితో వ్యక్తి గతంగా ఇబ్బంది పలువురు ఆశలను ఇబ్బంది పెడుతున్నట్లు పలువురు ఆశలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఆశా విధులు నిర్వహిస్తూ తన పని తాను చేస్తున్న మెడికల్ ఆఫీసర్, సూపర్వేజర్, పి హెచ్ ఎన్ కలిసి తమని మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నట్టు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గతంలో ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు సార్లు పలువురు అధికారులు హెచ్చరించిన తీరు మారడం లేదు, మేము చెప్పిందే వేదం అన్న చందంగా అధికారులు వ్యవహరించడం చూస్తే ఎవ్వరు మమ్మల్ని ఏమి చేయలేరని ధీమా కనపడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది 150 మంది ఆశా వర్కర్లు ఉన్నా పి హెచ్ సి లో కేవలం ఒక్క ఆశానీ టార్గెట్ చేసి ఆశా వర్కర్ విధులకు హాజరు కాకూడదని. మానసికంగా ఇబ్బందులు పెడుతూ మనోవేదనకు గురిచేస్తూ మానసికంగా వేధిస్తూ దుర్భశాలడుతున్నారు, మే నెలలో ఇన్సెంటివ్ కూడా వేయలేదు అని పిర్యాదు బాధితురాలు ఇచ్చిన సమాచారం మేరకు ఆశా వర్కర్ల యూనియన్ ఐ ఎన్ టి యూ సి అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మైముద ఉప్పల్ పీ హెచ్ సి మెడికల్ ఆఫీసర్ ను కలిసి సమస్యను తెలుసుకున్నారు మెడికల్ ఆఫీసర్ చెప్పిన విషయాల ప్రకారం ఆశా వర్కర్ ను టార్గెట్ చేసి జీతం రాకుండా చేసారని ఈ విషయాన్ని డీ ఎం & హెచ్ ఎం వో దృష్టికి తీసుకు వెళ్ళిన పలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ఆశా వర్కర్ విధుల పట్లా పూర్తి దర్యాప్తు చేసి మే నెలలో నిలిపివేసిన ఇన్సెంటివ్ రికవరి చేయాలని వ్యక్తిగత కక్షసాధింపు విరమించుకోవాలని మానవతా దృక్పథంలో ఆలోచించాలని లేదంటే ఈ విషయం పై అధికారుల వరకు తీసుకు వెళ్లడం జరుగుతుందని మైముద తెలిపారు.

# కేజీబీవీ బాలికల మధ్య డిప్యూటీ సీఎం 'బర్త్‌డే' వేడుకలు!

- **మన బిడ్డల భవిష్యత్తే రాష్ట్ర సంపద: డిప్యూటీ సీఎం భట్టి**
- **రాష్ట్రవ్యాప్తంగా 29 లక్షల మంది ప్రభుత్వ విద్యార్థులకు నేటి నుంచే అల్పాహార పథకం**
- **డిప్యూటీ సీఎం నిరాడంబరతకు ఇదే నిలువెత్తు రూపం: మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశంసలు**
- **మొయినాబాద్ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూన్ 15:**



తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన జన్మదిన వేడుకలను అత్యంత ఆత్మీయ వాతావరణంలో, విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సోమవారం ఆయన సందర్శించారు. కార్పొరేట్ హంగులకు దూరంగా, ప్రభుత్వ పాఠశాల బాలికల నవ్వుల మధ్య ఆయన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం అక్కడి వారిని ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి డిప్యూటీ సీఎం విద్యార్థినులతో పాటు కూర్చొని ఆత్మీయంగా మధ్యాహ్న భోజనం చేశారు. భోజన నాణ్యతను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**మన బిడ్డల భవిష్యత్తే రాష్ట్ర సంపద: డిప్యూటీ సీఎం భట్టి**

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మన బిడ్డల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తోందని స్పష్టం చేశారు. నేటి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా 29 లక్షల మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 'అల్పాహార (బ్రేక్‌ఫాస్ట్) పథకాన్ని' అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఇంటర్ చదువుతున్న ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల పిల్లలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెరుగైన బోధనతో పాటు నాణ్యమైన యూనిఫామ్‌లు, షూస్ అందిస్తున్నట్లు తెలిపారు."ఈనాటి విద్యార్థులే రేపటి మానవ వనరులు, రాష్ట్ర సంపద. వారి విద్యా, ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టడానికైనా వెనుకాడదు. పోషకాలతో కూడిన ఆహారం అందిస్తేనే విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదిగి ఈ పోటీ ప్రపంచంలో రాణించగలరు" అని భట్టి పేర్కొన్నారు.గత పదేళ్లలో డైట్ ఛార్జీలు పెంచకపోవడం వల్ల విద్యార్థులు పౌష్టికాహార లోపంతో ఇబ్బందులు పడ్డారని భట్టి విమర్శించారు. విద్యార్థులు పడుతున్న అవస్థలను గమనించిన ప్రజా ప్రభుత్వం 40% డైట్ చార్జీలు 200% కాస్మోటిక్ చార్జీలను పెంచిందని గుర్తు చేశారు. మొయినాబాద్ కస్తూరిబా గాంధీ రెసిడెన్షియల్ పాఠశాలలో అదనపు గదుల కోసం ఎస్టిమేషన్ వేసి పంపినట్లయితే ముఖ్యమంత్రితో మాట్లాడి తప్పనిసరిగా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఆర్థిక స్తోమత లేకపోయినా చదువుకోవాలనే బలమైన కోరిక ఉన్న బాలికల కోసమే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కేజీబీవీలను తీసుకొచ్చాయని, దీనివల్ల బాలికల డ్రాపౌట్స్ (బడి మానేసే వారి సంఖ్య) చాలా తగ్గిందని గుర్తు చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ఈ పాఠశాలలు అద్భుతమైన ఫలితాలు ఇస్తున్నాయని వివరించారు.

**భట్టి గారి నిరాడంబరతకు ఇదే నిదర్శనం: మంత్రి పొన్నం ప్రభాకర్**

డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ భట్టి విక్రమార్క గారిపై ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా, హంగూ ఆర్భాటాలకు పోకుండా కస్తూర్బా గాంధీ పాఠశాలలో చదువుతున్న పేద బాలికల మధ్యన జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం భట్టి గారి నిరాడంబరతకు, ఆయన సంస్కారానికి నిలువెత్తు రూపం. అని కొనియాడారు.గత ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలకు సంబంధించి పెండింగ్‌లో పెట్టిన డైట్, కాస్మోటిక్ బిల్లులను ఈ ప్రజా ప్రభుత్వం 'గ్రీన్ ఛానల్' ద్వారా వెను వెంటనే విడుదల చేసిందని మంత్రి పొన్నం గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు పస్తులతో ఉండకూడదనే లక్ష్యంతోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అల్పాహార పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించామన్నారు.తమకు డైట్, కాస్మోటిక్ చార్జీలను భారీగా పెంచినందుకు కేజీబీవీ విద్యార్థినులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే తమ చేతుల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పెట్టడం పట్ల విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తూ ఉపముఖ్యమంత్రికి ఆనందంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తమ మధ్య బర్త్‌డే జరుపుకోవడం ఎప్పటికీ మర్చిపోలేమని విద్యార్థినులు భావోద్వేగానికి లోనయ్యారు. అదేవిధంగా స్థానిక కాంగ్రెస్ నేత భీమ్ భరత్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షత వహించగా ప్రభుత్వ విప్ పట్నం మహేందర్రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కార్పొరేషన్ చైర్మన్లు చల్ల నరసింహారెడ్డి, అన్వేష్ రెడ్డి, కోట్నాక్ తిరుపతి, సిడబ్ల్యుసి సభ్యులు రుద్రరాజు, గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, ఆయన ఆయన పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# స్టాప్ డయేరియా క్యాంపెయిన్, పల్స్ పోలియోపై జిల్లా టాస్క్ ఫోర్స్ దృష్టి

- **జూన్ 16 నుంచి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ అమలు దశ ప్రారంభం**
- **ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశం**
- **జూన్ 28న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ**
- **ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించాలని సూచన**
- **జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం**
- **1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు డీ-వార్మింగ్ మాత్రల పంపిణీ**
- **జూలై 20న మాప్-అప్ కార్యక్రమం నిర్వహణ**
- **14-15 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్**
- **గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణపై ప్రత్యేక దృష్టి**
- **అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాల విజయవంత నిర్వహణకు పిలుపు**

**రంగారెడ్డి జిల్లా వెలుతురు జూన్ 15:**

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్, పల్స్ పోలియో కార్యక్రమం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (ఎన్‌డీడీ), హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ స్వర్ణకుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ కార్యక్రమాల పురోగతి, కార్యాచరణ ప్రణాళికను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి మాట్లాడుతూ స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌ను జూన్ 1 నుంచి 15 వరకు సన్నాహక దశగా, జూన్ 16 నుంచి జూలై 31 వరకు అమలు దశగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డయేరియా నివారణపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లను అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వల్నరబుల్ గ్రూపులకు తక్షణ ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని సంస్థల్లో ఓఆర్ఎస్ కార్నర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలోని ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జూలై 13న నిర్వహించనున్న కార్యక్రమంలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేట్ విద్యాసంస్థల ద్వారా డీ-వార్మింగ్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. తొలి విడతలో మాత్రలు తీసుకోలేకపోయిన వారికి జూలై 20న మాప్-అప్ కార్యక్రమం ద్వారా తిరిగి మాత్రలు అందజేయనున్నట్లు వెల్లడించారు.హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం వ్యాక్సిన్ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంపై విద్యార్థినులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించి విజయవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, వైద్య, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ పంటల కొనుగోలులో కేంద్రం తీరు ఆక్షేపనీయం

- దేశంలో ఎక్కడా లేని విధంగా అన్ని పంటలు కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ
- కేంద్రం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేసిన పంటలను కేంద్రం ఎందుకు కొనడం లేదు
- ధాన్యం ఉత్పత్తిలో దేశంలో అగ్రస్థానంలో నిలిచిన తెలంగాణ రైతాంగం పట్ల కేంద్రం తీరు సమంజ సమేనా?
- మార్క్ ఫెడ్ కార్యాలయంలో పంటల కొనుగోళ్ల పై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల ప్రెస్ మీట్



**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

దేశంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని పంటలు కొనుగోలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, కానీ తెలంగాణ రైతాంగం పట్ల కేంద్రం తీరు సమంజసంగా లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆక్షేపించారు.సోమవారం హైదరాబాద్ మార్క్ ఫెడ్ కార్యాలయంలో పంటల కొనుగోళ్లపై సమీక్ష చేసిన అనంతరం మంత్రి తుమ్మల మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం తన బాధ్యత వదిలివేసి రాష్ట్రాలపై భారం మోపడం సమంజసం కాదన్నారు. కేంద్రం ప్రకటించిన MSP కి పంటలు కొనుగోలు చేస్తే రాష్ట్రాలపై భారం మోపడం ఎలా చూడాలనీ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రం కొనుగోలు చేసిన 15 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలు 2 లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు కేంద్రం తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. పొద్దు తిరుగుడు కొనుగోలు పరిమితులు లేకుండా కేంద్రం కొనుగోలు చేయాలనీ కోరారు. ఎక్స్ పోర్ట్స్ మరియు ఇంపోర్ట్స్ పై అధికారం ఉన్న కేంద్రం పంటల కొనుగోలులో వివక్ష లేకుండా తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన పంటలు పరిమితులు లేకుండా తీసుకోవాలని, కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వేర్ హౌస్ గోడౌన్స్ కొత్తవి నిర్మాణం చేయాలన్నారు.పంటల మార్పిడి ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకుందనీ తెలిపారు.ఎల్ నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటల సాగు పై రైతులు ఆలోచన చేయాలనీ, ప్రభుత్వ సూచనల ప్రకారం రైతులు పంటల సాగు చేయాలని మంత్రి తుమ్మల కోరారు.

# ఎల్బీ నగర్ ఏసీపీ అమరగాని కృష్ణయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

- కేక్ కట్ చేసి ఘనంగా వేడుక
- శాలువాతో సన్మానించిన సంఘం నాయకులు
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం శుభాకాంక్షలు



**ఎల్బీ నగర్ వెలుతురు జూన్ 15:**

ఎల్బీ నగర్ ఏసీపీ అమరగాని కృష్ణయ్య గౌడ్ పుట్టిన రోజు సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.జాతీయ సంఘం అధ్యక్షులు బొంగు రఘు గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొని ఏసీపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి గౌరవం తెలిపారు.ఈ కార్యక్రమంలో సురిగి నర్సింహ గౌడ్, సంఘం రాష్ట్ర కార్యదర్శి పెద్దగోని వెంకట్ గౌడ్, మధుకర్ గౌడ్, కిరణ్ గౌడ్, పార్వతి గౌడ్, పాలెం వెంకటేష్ గౌడ్, నర్సింహ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కృషిని గుర్తు చేస్తూ...

(మొదటి పేజీ తరువాయి)

ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు.తాను పెరిగిన గ్రామంలో 85 శాతం మంది లంబాడీలు ఉండేవారని, వారి జీవన పరిస్థితులను చిన్నప్పటి నుంచే దగ్గరగా గమనించే అవకాశం తనకు లభించిందని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. 1976లో లంబాడీల సామాజిక, ఆర్థిక పరిస్థితులను స్వయంగా అధ్యయనం చేసిన ఇందిరా గాంధీ, వారి అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు.గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను తెలుసుకోవడంలో ఇందిరా గాంధీ ఎప్పుడూ ముందుండేవారని, గిరిజనుల వెనుకబాటుతనాన్ని గుర్తించి వారికి ఎస్టీ రిజర్వేషన్లు కల్పించడం ద్వారా వారి అభ్యున్నతికి బాటలు వేసిందని అన్నారు. నేడు గిరిజన సమాజం సామాజిక, విద్యా, రాజకీయ రంగాల్లో ఎదగడానికి ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాలే ప్రధాన కారణమని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతమే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సంక్షేమమని స్పష్టం చేసిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే సిద్ధాంతానికి కట్టుబడి రాష్ట్రంలో కుల గణన నిర్వహించారని తెలిపారు.

సామాజిక న్యాయం, సమాన అవకాశాలే కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలని, పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడమే విమర్శలు చేసే వారికి సరైన సమాధానమని అన్నారు.గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించి ఐదు దశాబ్దాలు పూర్తయిన సందర్భంగా చేపట్టనున్న బస్ యాత్రను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ఈ యాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గిరిజన సంక్షేమానికి చేసిన సేవలను ప్రజలకు వివరించనున్నట్లు సమావేశంలో వెల్లడించారు.

# లిబర్టీ తిరుపతి దేవాలయం పరిసరాల్లో నీటి కాలుష్య సమస్య - కార్పొరేటర్ చర్యలు

- దేవాలయ నిర్వాహకుల నుంచి కార్పొరేటర్‌కు వినతి
- పంచామృతం, ప్రసాద తయారీలో ఇబ్బందులు
- వాటర్ వర్క్స్ అధికారులతో తక్షణ సమీక్ష
- కొత్త తాగునీటి పైప్‌లైన్‌కు ప్రతిపాదన సిద్ధం
- బ్రహ్మోత్సవాల ముందు పనులు పూర్తి చేయాలన్న ఆదేశం



**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

లిబర్టీ తిరుపతి దేవాలయం పరిసర ప్రాంతంలో నీటి కాలుష్య సమస్య ఏర్పడటంతో దేవాలయ నిర్వాహకులు స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మహాలక్ష్మి రామన్నగౌడ్‌ను కలిసి సమస్యను వివరించారు. కాలుష్య నీటి కారణంగా పంచామృతం, ప్రసాదాల తయారీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భక్తులకు అందించే సేవలకు ఆటంకం కలుగుతోందని వారు తెలిపారు.దేవాలయ నిర్వాహకుల విజ్ఞప్తిపై స్పందించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్నగౌడ్ వెంటనే వాటర్ వర్క్స్ మేనేజర్ మున్నవ్వర్‌తో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. దేవాలయానికి ప్రత్యేకంగా కొత్త తాగునీటి పైప్‌లైన్ మంజూరు చేయాలని అధికారులు సూచించగా, ఆ ప్రతిపాదనపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధికారులు అవసరమైన అంచనాలు సిద్ధం చేసి పైప్‌లైన్ మంజూరుకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 19 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ సూచించారు.దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వచ్ఛమైన తాగునీటి సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగించాలని ఆమె అధికారులకు సూచించారు.సమస్యపై వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు తీసుకున్న కార్పొరేటర్‌కు దేవాలయ నిర్వాహకులు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇరాన్-అమెరికా చారిత్రాత్మక శాంతి ఒప్పందం

- ముగిసిన తీవ్ర ఉద్రిక్తతలు.. ఆంక్షల ఎత్తివేత
- అమెరికా ఆర్థిక, వ్యూహాత్మక దిగ్బంధనానికి తెరదించిన టెహ్రాన్
- 'అన్ని రకాల యుద్ధాలు ముగిశాయి'.. శాంతి పునరుద్ధరణే లక్ష్యమని ఇరాన్ స్పష్టీకరణ
- మధ్య ప్రాచ్య ప్రాంతంలో మారనున్న సమీకరణాలు..
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రపంచ దేశాలు



**ఇంటర్నెట్ డెస్క్, వెలుతురు జూన్ 15:**

అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక అతిపెద్ద చారిత్రాత్మక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ మరియు అమెరికా దేశాల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇరు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లు టెహ్రాన్ అధికారికంగా ప్రకటించింది. ఈ ఒప్పందంతో ఇరాన్‌పై అమెరికా విధించిన సుదీర్ఘ ఆర్థిక, వ్యూహాత్మక దిగ్బంధనం ముగిసిందని, అన్ని రంగాలలో మరియు అన్ని వైపుల నుంచి సాగుతున్న యుద్ధ వాతావరణానికి తెరపడిందని ఇరాన్ స్పష్టం చేసింది.

ఈ చారిత్రాత్మక ఒప్పందం ప్రకారం, ఇరాన్‌ను ఆర్థికంగా, రాజకీయంగా ఒంటరిని చేసేందుకు అమెరికా విధించిన కఠినమైన ఆంక్షలు మరియు నావికా, వైమానిక దిగ్బంధనాలు తక్షణమే రద్దు కానున్నాయి. గత కొంతకాలంగా మధ్య ప్రాచ్యం (మిడిల్ ఈస్ట్) ప్రాంతాన్ని కుదిపేస్తున్న "అన్ని రకాల యుద్ధాలు" ముగిశాయని, శాంతి పునరుద్ధరణే ఇరు దేశాల ప్రధాన ప్రాధాన్యతని టెహ్రాన్ వెల్లడించింది.

ఈ ఒప్పందం ఇరు దేశాల మధ్య సుదీర్ఘంగా సాగిన దౌత్యపరమైన చర్చల ఫలితంగానే సాధ్యమైందని, ప్రాంతీయ స్థిరత్వానికి ఇది ఎంతో దోహదపడుతుందని అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ చారిత్రాత్మక శాంతి ఒప్పందం పట్ల ఐక్యరాజ్యసమితితో పాటు పలు ప్రపంచ దేశాలు హర్షం వ్యక్తం చేశాయి. ఇరాన్–అమెరికా మధ్య మళ్లీ సత్సంబంధాలు నెలకొనడం వల్ల ప్రపంచ ఇంధన మార్కెట్ స్థిరపడటంతో పాటు, మధ్య ప్రాచ్య ప్రాంతంలో శాంతి భద్రతలు మరియు వ్యాపార లావాదేవీలు మెరుగవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ కీలక పరిణామానికి సంబంధించిన మరిన్ని క్షేత్రస్థాయి వివరాలు, ఇరు దేశాల అధికారిక ఉమ్మడి ప్రకటనలు త్వరలోనే వెలువడనున్నాయి.

# ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకానికి శ్రీకారం

- వేసవి సెలవుల అనంతరం పునఃప్రారంభమైన పాఠశాలలు
- రాష్ట్ర ప్రభుత్వ అల్పాహార కార్యక్రమానికి నాంది
- విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ
- కార్యక్రమంలో పాల్గొన్న మహాలక్ష్మి రామన్ గౌడ్
- విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన తొలి రోజు



**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

వేసవి సెలవుల అనంతరం సోమవారం తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో హిమాయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ పాల్గొన్నారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలను పంపిణీ చేశారు. అలాగే అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులతో ముచ్చటించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కొత్త విద్యా సంవత్సర తొలి రోజున విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.


# ఒడిశా తీరంలో లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ మిస్సైల్ ప్రయోగం విజయవంతం

- డీఆర్‌డీఓ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుండి ప్రయోగం
- లక్ష్యాలను విజయవంతంగా అందుకున్న క్షిపణి – ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా డేటా గుర్తింపు
- పూర్తి స్వదేశీ సాంకేతికతతో తయారీ..
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం

**చందీపూర్ (ఒడిశా), వెలుతురు జూన్ 15:**

భారత రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ సోమవారం ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుండి సుదూర లక్ష్యాలను ఛేదించే 'లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ మిస్సైల్' నింగిలోకి విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగానికి సంబంధించిన అన్ని రకాల ప్రాథమిక లక్ష్యాలను ఈ క్షిపణి పూర్తిగా అందుకుందని అధికారిక ప్రకటన వెల్లడించింది. చందీపూర్‌లోని ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ ఏర్పాటు చేసిన వివిధ రకాల ట్రాకింగ్ పరికరాల ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఈ ప్రయోగం విజయవంతమైనట్లు నిర్ధారించారు.ఈ లాంగ్ రేంజ్ ల్యాండ్ అటాక్ క్రూయిజ్ మిస్సైల్ పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించబడింది. దీనికి సంబంధించిన అన్ని రకాల సబ్–సిస్టమ్స్‌ను వివిధ డీఆర్‌డీఓ పరిశోధనా సంస్థలు, భారతీయ పారిశ్రామిక భాగస్వాములు సంయుక్తంగా అభివృద్ధి చేశారు. బెంగళూరుకు చెందిన 'ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్' ఈ ప్రాజెక్టుకు నోడల్ లాబొరేటరీగా వ్యవహరించింది.

సోమవారం జరిగిన ఈ క్షిపణి ప్రయోగాన్ని డీఆర్‌డీఓ ఉన్నతాధికారులతో పాటు భారత నావికాదళం, భారత వైమానిక దళం ప్రతినిధులు స్వయంగా వీక్షించారు.ఈ క్షిపణి ప్రయోగం విజయవంతం కావడం పట్ల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీఓ శాస్త్రవేత్తల బృందానికి, పారిశ్రామిక భాగస్వాములకు అభినందనలు తెలియజేశారు. ఈ లాంచ్ ప్రక్రియకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను రక్షణ శాఖ కార్యదర్శి, డీఆర్‌డీఓ ఛైర్మన్ రాజేష్ కుమార్ సింగ్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ విజయవంతమైన పరీక్షలో భాగస్వాములైన బృంద సభ్యులందరినీ ఆయన అభినందించారు.



# గాంధీ భవన్‌లో మళ్లీ 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమం

- బుధవారం నుంచి పునఃప్రారంభం
- తొలి కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి అజారుద్దీన్
- ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా కార్యక్రమం



**హైదరాబాద్ వెలుతురు జూన్ 15:**

కొన్ని రోజుల విరామం అనంతరం గాంధీ భవన్‌లో నిర్వహించే 'ప్రజలతో ముఖాముఖి' కార్యక్రమం మళ్లీ ప్రారంభం కానుంది. బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ పాల్గొని ప్రజల సమస్యలు, వినతులను స్వీకరించనున్నారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ప్రజా సమస్యలను నేరుగా మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందేందుకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తోంది.గతంలో ప్రతి బుధవారం గాంధీ భవన్‌లో ఒక మంత్రి పాల్గొనే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేవారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా నిలిచిపోయిన ఈ కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని పార్టీ నాయకులు కోరారు.

# యాచారం మండల ఉపసర్పంచ్‌ల ఫోరం ఎన్నిక సమావేశం విజయవంతం

**యాచారం మండలం ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా మచ్చ అనిల్ కుమార్**



**యాచారం వెలుతురు జూన్ 15:**

యాచారం మండల కేంద్రంలోని శ్రీసాయి శరణం ఫంక్షన్ హాల్ లో యాచారంమండల ఉపసర్పం చ్‌ల ఫోరం ఎన్నికల సమావేశం ఘనం గా నిర్వహించబడింది ఈ సమావేశంలో మండలంలోని వివిధ గ్రామపంచాయతీల ఉపసర్పంచ్‌లు పాల్గొని ఏకగ్రీవంగా ఫోరం కమిటీని ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అధ్యక్షుడిగా మచ్చ అనిల్ కుమార్ (గునగల్ ఉప సర్పంచ్)ఉపాధ్యక్షుడు విస్లావత్ రాజు (తక్కళ్ళపల్లితండాఉపసర్పంచ్)ప్రధానకార్యదర్శి దెంది మధు క ర్ రెడ్డి (మేడిపల్లి ఉపసర్పంచ్)జాయింట్ కార్యదర్శులుగౌర నాగరాజు (ధర్మన్నగూడ ఉప సర్పం చ్)అనమోని రవీందర్ (కుర్మి ద్దాఉపసర్పంచ్) ఖజాంచి (ట్రెజరర్)రెడ్డమోని శిరీష వెంకటేష్ యాద వ్ (మల్కీజ్‌గూడ ఉప సర్పంచ్) ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుమ్మరిగూ డెం మంగ కృష్ణ (యాచారం ఉప సర్పంచ్)గౌర లక్ష్మణ్(గడ్డమల్లయ్యగూడ ఉప సర్పంచ్) నాయిని శ్రీకాంత్ (చింతుల్లా ఉపసర్పంచ్) అనిత రమేష్ (కొత్తపల్లి ఉప సర్పంచ్)మల్లమ్మ (మాల్ ఉప సర్పంచ్) సువర్ణ వెంకటేష్ (తక్కళ్ళపల్లి ఉప సర్పంచ్)ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సమావేశంలో పాల్గొన్న ఉపసర్పం చ్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు. యాచారం మండలంలోని గ్రామపం చాయతీల అభివృద్ధి ఉపసర్పంచ్ ల సమస్యల పరిష్కారం మరియు స్థానిక సంస్థల బలోపేతానికి సమిష్టి గా కృషి చేయాలని నిర్ణయించారు యాచారం మండల ఉపసర్పంచ్‌ల ఫోరం తరపున నూతన కమిటీకి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# అడవి పశువులను తరలించి రైతుల పంటలను కాపాడాలి మీరు తరలిస్తారా మమ్ములను తరలించుకోమంటారా

- **గారెడ్డి జిల్లా ప్రజా వాణిలో బైఠాయించిన బండ లేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ**

**ఇబ్రహీంపట్నం వెలుతురు జూన్ 15:**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కొంగర కలాన్ రంగారెడ్డి జిల్లా కార్యాలయం మంచాల మండలం బండలేమూర్ గ్రామంలో అడవి పశువులు ఎక్కువై రైతుల పంట పొలాలను నాశనం చేస్తున్నా యని వాటిని ప్రభుత్వ ఇక్కడ నుండి తరలించాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించు కోవడం లే దని ప్రజావాణిలో బైఠాయించి నిరసన వ్యక్తంచేసిన బండలేమూర్ గ్రామమాజీ సర్పంచ్ పొచమో ని కృష్ణ వినతిపత్రం అందజేసి బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఇలాంటి వినతి పత్రాలు ఇచ్చి ఇచ్చి అలిసి పోయామని ఇప్పుడు పంటలు వేసే సమయం కాబట్టి పశువులను ఎప్పుడూ తరలిస్తారో ఈరోజు చెప్పేదాకా కదిలేది లేదని బైఠాయించి కూర్చున్నాడు ఈసందర్భంగా బండలేమూర్ మాజీ సర్పంచ్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ గ్రామం పరిసర ప్రాంతంలో పశువుల బెడద ఎక్కు వైందని దీని కారణంగా పది సంవత్సరాలుగా రైతులు పంటలను పందించుకునే పరిస్థితి లేకుం డా అయిందని అన్నారు గ్రామంలోని అనేక మంది రైతులు తమ పంట పొలాల్లో పశువుల బెడ దతో పంటలు వేసుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతపది సంవత్సరాలుగా పంటలు వేసుకోలేక రైతులు తీవ్రం గా నష్టపోతున్నారు రాత్రిపూట పశువుల బెడద నుండి పం టలను కాపాడుకోవడానికి రాత్రనకాపగలనకా కాపుకాసిన రక్షణ లేకుండా పోతుంది10 సంవ త్సరాలుగా 100 పశువుల దాకా ఉన్నాయని వాటి వలన పంటలువేసుకోలేక పోతున్నాము తమ పొలాల్లో పంటలు వేయకుండా బీడులుగా మారి ప్రభుత్వంనుంచి వచ్చే రైతుభరోసా పథ కం కూడా వర్తించడం లేదని అన్నారు.రైతు భరోసా అందకపోయినా కనీసం పంటపండించుకొని పూట గడుపుకుందామన్న పరిస్థితి లేకుండా పోయింది అట్టి పశువులను ఇక్కడి నుండి తరలించాలని పలుమార్లు ప్రభుత్వ అధికారులకు విన్నవించిన ప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు గత పది సంవత్సరాలుగా పంటలను పశువులతోటి కాపాడుకోలేక పోయాముఇప్పుడు పంటలు వేసే సమయం కాబట్టి పశువులను ఎప్పుడూ తరలిస్తారో చెప్పేదాక కదిలేది లేదని బైఠా యించడం జరిగిందనీ చెప్పారు మూడు రోజుల్లో పశు సంవర్ధక శాఖ ఫారెస్ట్ పంచాయతీ రాజ్ శాఖ ల అధికారులు కూర్చొని నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగిందని అన్నారు వెంటనే పశువులను తరలించడానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

- **వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి.**
- **కక్కిరేణి గ్రామ సర్పంచ్ చిల్ల మధురవేణి సురేష్ పిలుపు.**



**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 15:**

మండలంలోని కక్కిరేణి గ్రామంలో ఈరోజు పాఠశాల పునః ప్రారంభోత్సవం రోజున ఊరిలో ఉన్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకి ఆహ్వానిస్తూ బడిబాట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జిల్లా మధురవేణి సురేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలని అలా చదివిన విద్యార్థుల తల్లిదండ్రులకే సంక్షేమ పథకాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న పై అధికారుల సూచనలను ఈ సందర్భంగా తల్లిదండ్రులకు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక అవకాశాలు కల్పించుకోవడం కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం కక్కిరేణి గ్రామానికి మధిర గ్రామమైన రంగమ్మ గూడెంలో ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులను మీ విద్యార్థులను పాఠశాలకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి తల్లిదండ్రులు స్పందిస్తూ రవాణా సౌకర్యం గనుక కల్పిస్తే మా పిల్లల్ని కక్కిరేణి పాఠశాలలో చేర్పిస్తామని తల్లిదండ్రులు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడిగోటి పాండు ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ జి. ఉపాధ్యాయులు రాజన్ బాబు ,భద్రయ్య ,గణేష్ గోపాల్ రెడ్డి ,శ్రీనివాసరావు , శేఖర్ రెడ్డి , కృష్ణ , స్వర్ణలత , జ్యోతి , గ్రామ వార్డు సభ్యులు చిల్ల చంద్రశేఖర్ , కోళ్ల సుమలత వెంకన్న ,బోడ మనీషా నరసింహ ,పిండి సైదులు ,చిల్ల మధు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి : అధికారులను ఆదేశించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) జూన్ 15:**

సోమవారం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ రామకృష్ణ నగర్, బాల్ రెడ్డి నగర్ లలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అధికారులతో పర్యటించి మౌలిక వసతుల కల్పనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా... త్రాగునీటిలో మురుగునీరు కలవడంతో త్రాగడానికి నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని అన్నారు. కాలనీలో లో ప్రెజర్ తో నీటిని సరఫరా చేయడం మూలంగా త్రాగడానికి నీళ్లు సరిపోక నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి రామకృష్ణ నగర్ కాలనీవాసులు తీసుకు వచ్చారు. అదేవిధంగా బాల్ రెడ్డి నగర్ లో లో ప్రెజర్ తో త్రాగునీటి సరఫరా అవడంవల్ల తాగడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కాలనీలో పెండింగ్ లో సిసి రోడ్డు పనులను చేపట్టడంతో పాటు కాలనీ పార్క్ వద్ద



విద్యుత్ వైర్ల సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే ని కోరారు.అనంతరం బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ.... వేసవికాలంలో త్రాగడానికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, లో ప్రెజర్ తో నీటిని సరఫరా చేయడం వల్ల కాలనీలోని చివరి ఇంటి వరకు నీరు అందడం లేదని, తాగునీటి సరఫరాను మెరుగుపరిచేలా చర్యలు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ ఈఈ భద్రు, వాటర్ వర్క్స్ డీజీఎం ప్రసాద్ రావు, ఇంజనీరింగ్ ఏఈ గోపాలకృష్ణ, ఎలక్ట్రికల్ రవీందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ భాస్కర్, మాజీ కౌన్సిలర్లు కిషన్ రావు, సూర్య ప్రభ, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్ల కంటి బాలయ్య, ఎండి.నజీరుద్దీన్, రమణారెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్, దిలీప్ గౌడ్, కొత్త నరసింహారెడ్డి, రామకృష్ణ నగర్ కాలనీవాసులు కనకయ్య, శ్యామ్, రమేష్, ప్రసాద్, సాగర్ రాములు, సాయిలు, బాల్ రెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు దుర్గా రెడ్డి, సభ్యులు లింగారెడ్డి, లక్ష్మయ్య, ప్రసాద్, వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, భాను, కృష్ణ, బి. కృష్ణమూర్తి చారి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో శివస్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి ఆధ్వర్యంలో 15వ సోమవారం అన్నదాన కార్యక్రమం

- **అన్నదాన ప్రభువు పాండాల రాములు గౌడ్**

**మంచాల వెలుతురు జూన్ 15:**

మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ కంఠమహేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి సోమవారం రోజు గౌడ సంఘం పెద్దలు దాతల సహకారంతో శివస్వాముల గురుస్వామి లొంగరీ యాదగిరి అ న్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు ఈసోమవారం అన్నదాన ప్రభువు పాండాల రాములు గౌడ్ ముందుగా కంఠమహేశ్వర స్వామికి శివలింగానికి ప్రత్యేకపూజలు చేసిన అన్నదాన ప్రభువు పాండాల రాములుగౌడ్ కుటుంబ సభ్యులుశివ స్వాముల గురుస్వామి లొంగరి యాదగిరి బొంద్ర మోని అంజయ్య ముదిరాజ్ అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు ఈకార్యక్రమంలో అయ్యప్పస్వాముల



గురుస్వాములు కావలి శ్రీనివాస్ ముదిరాజ్ లొంగరి దాసుఅయ్యప్ప స్వామి నుకం రాజు ముదిరాజ్ గౌడ సంఘం పెద్దలు చెరుకు నరసింహగౌడ్ అంతటి రాజుగౌడ్ పాండాల కృష్ణగౌడ్ అంతటి దశరథ గౌడ్ కొత్తపల్లి మహేందర్ గౌడ్ సిద్ధగోని రమేష్ గౌడ్ వైయస్సార్ మాధ గోని జంగయ్యగౌడ్ కొత్తపల్లి నరసింహగౌడ్ ముద్ద అశోక్ గౌడ్ భక్తులు బుస్సునరేష్ ముదిరాజ్ మద్ది భాష.అన్నదాన ప్రభు కుటుంబ సభ్యులు భక్తులు పెద్దఎత్తున పాల్గొని అన్నదాన ప్రసాదం స్వీకరించారు.

# తప్పుడు ప్రచారలతో అడ్మిషన్స్ తీసుకుంటు, నిబంధనలు పాటించని పల్లవి మోడల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారికి వినతి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జూన్ 15:**

నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను మోసగిస్తున్న పల్లవి మోడల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని, జిల్లా విద్యాధికారులు పర్యవేక్షణ చేసి సమగ్ర విచారణ చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు,లావుడ్య రాజు డిమాండ్ చేశారు. రామన్నపేట పల్లవి మోడల్ స్కూల్ గుర్తింపును రద్దుచేసి చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి బిక్షపతి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా



ఫీజులు నిర్ణయం చేసి లేనిపోనివి చూయించి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, సీబీఎస్ఈ అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ తల్లిదండ్రులను మోసగిస్తున్నారని అన్నారు. మోడల్ స్కూల్ అంటూ తోక పేరు తగిలించి ప్రచారం చేయకూడదని నిబంధనలు తుంగలో తొక్కి యాజమాన్యం వ్యవహరిస్తుంటే విద్యాధికారులు చూసి చూడనట్టు వివరిస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతమైన రామన్నపేట మండల కేంద్రంలో అధిక ఫీజుల సంస్కృతిని తీసుకువచ్చి పేద విద్యార్థులని, తల్లిదండ్రులని మోసగిస్తున్నారని. నూతన పాఠశాలలకు ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఎవరు అనుమతి ఇవ్వరని కానీ పదవ తరగతి వరకు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని వెంటనే జిల్లా విద్యాధికారులు పర్యవేక్షించి పాఠశాల యాజమాన్యంపై చర్య తీసుకొని పాఠశాల గుర్తింపును రద్దు చేయకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఇందు రాణి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరిస్తున్న విప్ బీర్ల, ఎమ్మెల్యే కుంభం

- **రిస్క్ సినిమా పోస్టర్ ఆవిష్కరణ..**
- **ఈనెల 26న తెలుగు రాష్ట్రాలలో విడుదల..**
- **భువనగిరి బిడ్డ సినిమా రంగంలో రాణించడం అభినందనీయం..**
- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి జూన్,15 (వెలుతురు న్యూస్ ):**

భువనగిరి ముద్దుబిడ్డ వర్ధమాన నటుడు సందీప్ అశ్వ నటించిన సినిమా పోస్టర్ ను సోమవారం జిల్లా కేంద్రంలోని వివేరా హోటల్ లో వర్ధమాన నటుడు సందీప్ అశ్వ తో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లు లాంఛనంగా ఆవిష్కరించారు. ఈనెల 26 న తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి బిడ్డ తెలుగు సినిమా రంగం లో రాణించాలని మన ప్రాంతం వాసి సినిమా రంగంలో రాణించడం సంతోషకరమన్నారు ఈనెల 26 న విడుదలై ప్రజాదరణ పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత రావి సురేందర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ తంగెలపల్లి శ్రీవాణి రవికుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ పీసీసీ డెలికేట్ తంగళ్ళపల్లి రవికుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.




# వినూత్నమైన రీతిలో నూతన విద్యా సంవత్సరం ఆరంభం



**మోత్కూర్, జూన్ 15, (వెలుతురు న్యూస్ ):**

నూతన విద్యా సంవత్సరం విద్యుల్లతలతో ప్రజ్వలిల్లాలని, విద్యార్థుల జీవితాలలో జ్ఞాన జ్యోతులు వెలగాలని, చిన్నారులను హారతులతో, అక్షింతలతో, ఆశీర్వచనం పలికి తరగతి గదిలోకి ఉపాధ్యాయులు ఆహ్వానించారు. మోత్కూర్ మండలం పాలడుగు గ్రామం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వినూత్నమైన రీతిలో విద్యా సంవత్సరం ప్రారంభమైంది.అందంగా అలంకరించిన పాఠశాల ప్రాంగణంలో సరస్వతీమాతకు జ్యోతి ప్రజ్వలన గావించి విద్యార్థులందరినీ మంగళ హారతుల మధ్య తరగతి గదిలోకి ఆహ్వానించారు. గ్రామ సర్పంచి శ్రీ అంతటి భగవంతు గ్రామంలోని బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలకే పంపించాలని కోరినారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి మిడిదొడ్డి శైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటగిరి, రాములు, విజయ, ప్రశాంతి, నికిత, స్వాతి, గ్రామ పెద్దలు యువకులు, సమబాన సంఘ సభ్యులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా చెరువుగట్టులో భక్తుల రద్దీ



**నార్కట్ పల్లి వెలుతురు జూన్ 15:**

తెలంగాణ ప్రసిద్ధ శైవక్షేత్రమైన నార్కట్‌పల్లి మండలంలోని చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం సెలవుదినం కావడంతో జిల్లా నలుమూలల నుంచి భక్తులు చెరువుగట్టుకు పోటెత్తి స్వామివారిని దర్శించుకున్నారు.కొండపై ఉన్న గర్భగుడిలో తెల్లవారుజామున పరమశివునికి శాస్త్రోక్తంగా పంచామృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహామండపంలో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించగా, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.తదనంతరం పార్వతి పరమేశ్వరులకు లక్షపుష్పార్చన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు భక్తులకు కనుల పండుగగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు రామలింగేశ్వర శర్మ, కార్యనిర్వాహణాధికారి నవీన్, సూపరింటెండెంట్‌తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# BLA లకు ప్రత్యేక అవగాహనా సదస్సు

**భువనగిరి జూన్, 15 (వెలుతురు న్యూస్):**

భువనగిరి పట్టణం లోని స్థానిక హోటల్ వివేరా నిర్వహించిన SIr పై అవగాహనా సమావేశం లో పాల్గున్న ఏఐసీసీ ఆబ్జార్ వార్ సచిన్ సవత్ పాల్గున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ SIR పేరు తో బీజేపీ ప్రభుత్వం మోసం చేస్తుంది అని తెలిపారు అందుకు కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి అని తెలిపారు జిల్లా అధ్యక్షులు బిర్లా ఐలయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ తాంగేళ్ళాపల్లి శ్రీవాణి రవి కుమార్ గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ తదితరులు పాల్గున్నారు.



# బ్రిటన్ సంచలన నిర్ణయం 16 ఏళ్లలోపు వారికి సోషల్ మీడియా నిషేధం

- ప్రధాని కీర్ స్టార్మర్ సంచలన ప్రకటన
- ఒక తండ్రిగా నిర్ణయం తీసుకున్నానన్న కీర్
- వేలాది మంది తల్లిదండ్రుల అభిప్రాయాల సేకరణ
- ప్రమాదకరమైన కంటెంట్‌తో పెరుగుతున్న ఆన్‌లైన్ వేధింపులు
- అంతులేని స్క్రోలింగ్ వ్యసనంలో చిక్కుకున్న బాల్యం
- వచ్చే ఏడాది వసంతకాలం నుండి కొత్త చట్టం అమలు
- కుటుంబ సంభాషణల కోసం వాట్సాప్‌కు మినహాయింపు
- వయో నిర్ధారణ కోసం ప్రత్యేక సాంకేతిక వ్యవస్థ
- ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న సోషల్ మీడియా నియంత్రణలు

**బ్రిటన్ వెలుతురు జూన్ 15:**

డిజిటల్ యుగంలో పిల్లలపై సోషల్ మీడియా చూపిస్తున్న ప్రతికూల ప్రభావాల గురించి ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బ్రిటన్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక మరియు అత్యంత కీలకమైన నిర్ణయాన్ని తీసుకుంది. దేశంలో 16 ఏళ్లలోపు వయసున్న పిల్లలు సోషల్ మీడియా యాప్‌లను ఉపయోగించకుండా పూర్తిస్థాయిలో నిషేధం విధించనున్నట్లు బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ సోమవారం అధికారికంగా ప్రకటించారు. లండన్‌లోని ప్రధానమంత్రి అధికార నివాసమైన '10 డౌనింగ్ స్ట్రీట్' నుండి ఆయన దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. పిల్లల మానసిక ఆరోగ్యం, వారి భద్రత మరియు కుటుంబ జీవనంపై సోషల్ మీడియా వ్యసనం తీవ్ర ప్రభావం చూపుతోందని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ప్రధాని స్పష్టం చేశారు.ప్రధాని కీర్ స్టార్మర్ తన ప్రసంగంలో ఈ నిర్ణయం వెనుక ఉన్న భావోద్వేగ కోణాన్ని పంచుకున్నారు. తాను దేశ ప్రధానిగా మాత్రమే కాకుండా, ఇద్దరు చిన్న పిల్లలకు తండ్రిగా కూడా ఈ నిర్ణయాన్ని ఒక బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. నేటి కాలంలో ప్రతి ఇంటా తల్లిదండ్రులు తమ పిల్లల ఆన్‌లైన్ అలవాట్లపై తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత అనేది పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడాలే తప్ప, వారి జీవితాలనే నాశనం చేసే స్థాయికి వెళ్లకూడదని స్టార్మర్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే భావితరాల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చట్టాన్ని తీసుకు వస్తున్నట్లు వివరించారు.ఈ భారీ నిషేధ నిర్ణయాన్ని బ్రిటన్ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకోలేదు. దీనికి ముందు దేశవ్యాప్తంగా ఉన్న వేలాది మంది తల్లిదండ్రులతో ప్రభుత్వం విస్తృతంగా సంప్రదింపులు జరిపింది. పిల్లలపై సోషల్ మీడియా ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై తల్లిదండ్రులు, విద్యావేత్తలు, మనస్తత్వ నిపుణులు మరియు బాలల హక్కుల కార్యకర్తల నుంచి విలువైన అభిప్రాయాలను, నివేదికలను సేకరించింది. ఈ సర్వేలలో మెజారిటీ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై భయాందోళనలు వ్యక్తం చేశారని ప్రధాని తెలిపారు.టిక్ టాక్, స్నాప్‌చాట్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి ప్రముఖ సోషల్ మీడియా వేదికల వల్ల చిన్న పిల్లలు తమ వయసుకు మించిన, ప్రతికూలమైన కంటెంట్‌ను చూస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ బెదిరింపులు మరియు ఇతర దుర్వినియోగ సంఘటనలు పెరగడానికి ఈ యాప్‌లే ప్రధాన కారణమవుతున్నాయని ప్రధాని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల మానసిక స్థితిని దెబ్బతీసే ఇటువంటి ప్రమాదకరమైన అంశాలకు వారిని దూరంగా ఉంచడం అత్యంత అవసరమని ప్రభుత్వం గుర్తించింది.సోషల్ మీడియా




కంపెనీలు తమ వినియోగదారులను ఎక్కువ సమయం యాప్‌లలోనే ఉంచుకునేలా ప్రత్యేకమైన అల్గారిథమ్‌లను రూపొందిస్తున్నాయని బ్రిటన్ ప్రధాని విమర్శించారు. ముఖ్యంగా 'అంతులేని స్క్రోలింగ్' వంటి ఫీచర్లు చిన్న పిల్లలను ఒక వ్యసనంలా మారుస్తున్నాయని అన్నారు. దీనివల్ల పిల్లలు తమ విలువైన సమయాన్ని కోల్పోవడమే కాకుండా చదువుపై పూర్తిగా దృష్టిని కోల్పోతున్నారు. పుస్తకాలు చదవడం, బయటకు వెళ్లి స్నేహితులతో ఆడుకోవడం, సమయానికి నిద్రపోవడం వంటి ఎంతో ఆరోగ్యకరమైన అలవాట్లకు నేటి తరం పిల్లలు పూర్తిగా దూరమవుతున్నారని ఆయన గుర్తుచేశారు.ఈ కొత్త నిషేధాన్ని క్షేత్రస్థాయిలో గట్టిగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చట్టపరమైన అధికారాలు మరియు ప్రణాళికలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని బ్రిటన్ ప్రభుత్వం వెల్లడించింది. వచ్చే ఏడాది (2027) వసంతకాలం నాటికి ఈ చట్టాన్ని అధికారికంగా అమల్లోకి తీసుకువస్తామని ప్రధాని స్పష్టం చేశారు. పెద్ద పెద్ద సాంకేతిక సంస్థలను (టెక్ కంపెనీలను) నియంత్రించడం లేదా మార్చడం అసాధ్యమనే భావన చాలామందిలో ఉందని, కానీ ప్రజా హితం కోసం ఎలాంటి మార్పులైనా తీసుకురాగల శక్తి మరియు సంకల్పం తమ ప్రభుత్వానికి ఉన్నాయని స్టార్మర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని పర్యవేక్షించడం సవాలుతో కూడుకున్నదైనా, పిల్లల భవిష్యత్తు కోసం వెనకడుగు వేసేదే లేదన్నారు.ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ డిజిటల్ నిషేధం అన్ని రకాల ఆన్‌లైన్ సేవలకూ వర్తించదని బ్రిటన్ స్పష్టం చేసింది. కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పాఠశాల అవసరాల కోసం కమ్యూనికేషన్ చేసుకునేందుకు వీలుగా 'వాట్సాప్' వంటి మెసేజింగ్ యాప్‌లకు ఈ చట్టం నుండి మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే అదే సమయంలో లైవ్ స్ట్రీమింగ్ వేదికలు, ఆన్‌లైన్ గేమింగ్ సేవలు మరియు అపరిచిత వ్యక్తులు నేరుగా పిల్లలతో చాటింగ్ లేదా సంప్రదింపులు జరిపే అవకాశం ఉన్న అన్ని రకాల ప్లాట్‌ఫారమ్‌లపై కఠినమైన పరిమితులు ఉంటాయని పేర్కొన్నారు.ఈ నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి మరియు పిల్లలు తప్పుడు వయసు వివరాలతో సోషల్ మీడియా ఖాతాలు తెరవకుండా అడ్డుకోవడానికి బ్రిటన్ ప్రభుత్వం ఒక ప్రత్యేక 'వయో నిర్ధారణ వ్యవస్థ'ను అభివృద్ధి చేస్తోంది. దీని ద్వారా డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లలో లాగిన్ అయ్యే ప్రతి ఒక్కరి వయసును ఖచ్చితంగా తనిఖీ చేస్తారు. ఒకవేళ ఏ సంస్థ అయినా నిబంధనలను ఉల్లంఘించి 16 ఏళ్లలోపు పిల్లలకు తమ సేవలను అందిస్తే, ఆయా అంతర్జాతీయ సాంకేతిక కంపెనీలపై భారీగా జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు ఉంటాయని ప్రభుత్వం హెచ్చరించింది.చిన్న పిల్లల సోషల్ మీడియా వినియోగంపై కఠినమైన పరిమితులు లేదా వయోపరిమితులు విధిస్తున్న దేశాల జాబితాలో ఇప్పుడు బ్రిటన్ కూడా చేరింది. నిజానికి గతేడాదే ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్లలోపు పిల్లలపై ఇటువంటి సమగ్ర నిషేధాన్ని విజయవంతంగా అమలు చేసి ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది. ఫ్రాన్స్ దేశం కూడా 15 ఏళ్లలోపు పిల్లల కోసం సోషల్ మీడియా నిషేధ చట్టాన్ని వేగవంతం చేస్తోంది. జపాన్ కూడా సోషల్ మీడియా సంస్థలపై బాధ్యతలను కఠినతరం చేయాలని నిర్ణయించగా, స్పెయిన్ మరియు డెన్మార్క్ వంటి మరికొన్ని యూరప్ దేశాలు కూడా ఇదే తరహా చట్టాలను తీసుకువచ్చేందుకు తీవ్రంగా పరిశీలిస్తున్నాయి.

# తెలంగాణకు రూ.3,820 కోట్ల ఉపాధి హామీ నిధులు మంజూరు

- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.2,200 కోట్ల వాటా విడుదల చేయాలి: డా. బూర నర్సయ్య గౌడ్

**హైదరాబాద్, వెలుతురు జూన్ 15:**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.3,820 కోట్లు మంజూరు చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా విడుదల చేయాల్సిన సుమారు రూ.2,200 కోట్ల మ్యాచింగ్ ఫండ్స్‌ను వెంటనే విడుదల చేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ ఎంపీలు, పార్టీ నాయకత్వం చేసిన కృషి ఫలితంగా తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసిందన్నారు.గ్రామీణాభివృద్ధి, గ్రామీణ ఉపాధి కల్పనకు కేంద్ర ప్రభుత్వం తన వాటాగా 60 శాతం నిధులను ఇప్పటికే అందుబాటులో ఉంచిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 40 శాతం మ్యాచింగ్ ఫండ్స్‌ను ఇప్పటివరకు విడుదల చేయకపోవడం విచారకరమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేస్తే మొత్తం రూ.6,370 కోట్లకు పైగా నిధులు గ్రామీణాభివృద్ధి, ఉపాధి కార్యక్రమాలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నిధుల కొరత కారణంగా కొత్తగా ఎన్నికైన సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామ పంచాయతీల్లో అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

దేశంలోని ఇతర రాష్ట్రాలు తమ వాటా నిధులను సమకూరుస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర వాటా విడుదల చేయకపోవడం వల్ల రాష్ట్రంలోని సుమారు 12,700 గ్రామ పంచాయతీలు నిధులను కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రాజకీయ విమర్శలకు బదులుగా గ్రామీణాభివృద్ధిపై దృష్టి సారించి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మ్యాచింగ్ ఫండ్స్ విడుదల చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్, ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన, వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, అమృత్ సరోవర్, కాంపా నిధులు తదితర పథకాల ద్వారా తెలంగాణకు భారీగా నిధులు అందిస్తోందని గుర్తు చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతగా ఇవ్వాల్సిన నిధులను వెంటనే విడుదల చేయకపోతే గ్రామ గ్రామాన ప్రజలు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులను కలుపుకొని బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు, ధర్నాలు చేపడతామని డా. బూర



నర్సయ్య గౌడ్ హెచ్చరించారు.

# భువనగిరిలో 'చలో డిండి చింతపల్లి' పోస్టర్ ఆవిష్కరణ

**భువనగిరి, వెలుతురు జూన్ 15:**



నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం డిండి చింతపల్లి గ్రామంలో జూన్ 21న నిర్వహించనున్న తెలంగాణ అమర వీరుల స్మారక స్తూపం ఆవిష్కరణ, ర్యాలీ, బహిరంగ సభలను విజయవంతం చేయాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం 'చలో డిండి చింతపల్లి' పోస్టర్‌ను టీయూజేఏసీ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీయూజేఏసీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బాకారం లావణ్య మాట్లాడుతూ తొలి దశ, మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైన ఉద్యమకారుల జ్ఞాపకార్థం డిండి చింతపల్లిలో అమరవీరుల స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జూన్ 21న జరిగే స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించే విషయంలో ప్రభుత్వం జాప్యం చేయవద్దని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పూస శ్రీనివాస్, ఎర్ర జాన్సన్, బట్టు రామచంద్రయ్య, బండారు రవివర్ధన్, చిలుకమారి గణేష్ మాదిగ, కొండాపురం శ్రీనివాస్, గాజుమల్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై అప్రమత్తంగా ఉండాలి

**సూర్యాపేట, వెలుతురు జూన్ 15:**



జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో నిర్వహించిన తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా పరిశీలన, పార్టీ డిజిటల్ సభ్యత్వాలపై బీఎల్ఏలకు అవగాహన కల్పించారు. రాబోయే ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, ఓటర్ల జాబితాలో బీఆర్ఎస్ అనుకూల ఓట్లు తొలగిపోకుండా ప్రతి బూత్ స్థాయిలో పరిశీలించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. ఇతర రాష్ట్రాల్లో ఓటర్లు జాబితాల నుంచి గల్లంతైన ఉదంతాలను గుర్తు చేస్తూ తెలంగాణలోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలపై విమర్శలు చేసిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, కంచర్ల రామకృష్ణారెడ్డి, గుజ్జా దీపికా యుగంధర్ రావు తదితరులు పాల్గొన్నారు.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com